మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మధ్యాహ్న భోజన జిల్లా కార్యదర్శి బంటు రాజేశ్వరి మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించి ప్రభుత్వమే నేరుగా నిత్యవసర వస్తువులు గుడ్లు సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల విజయలక్ష్మి, డీ. సరళ, వెంకాయమ్మ సైదమ్మ, దేవమ్మ, మదీనా, గోవిందమ్మ అరుణ, నాగమణి, ఎల్లమ్మ, కమలమ్మ పాల్గొన్నారు.

సమ్మె నోటీసులు అందజేత

నవతెలంగాణ-నాంపల్లి



ఆశా కార్యకర్తలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 25 నుంచి ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు తమ విధులను బహిష్కరించి సమ్మెకు వెళుతున్నామని నాంపల్లి మండలంలోని ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నాంపల్లి తహసీల్దార్‌కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ ఆశా వర్కర్లకు 18 వేలు కనీస వేతనం ఇవ్వాలని, ఆశ వర్కర్లని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని అర్హులైన ఆశ వర్కర్లని ఏఎన్ఎంలుగా ప్రమోషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 25 వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవదిక సమ్మెలో ఆశ వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని హక్కులు సాధించే వరకు సమ్మె కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల ఉపాధ్యక్షురాలు ఎదుళ్ళ కవిత, జిల్లా కమిటీ సభ్యులు కోరే లలిత, ఎదుళ్ళ సునీత, సైదమ్మ రజిత, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీశైలం యాదవ్ మృతి బాధాకరం

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-చింతపల్లి



చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామానికి చెందిన సన్నాయిల శ్రీశైలంయాదవ్ మృతి బాధాకరమని బీఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం నసర్లపల్లి గ్రామంలో శ్రీశైలం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన్ దాన్ సంస్థ కు అవయవాల దానం చేసి కుటుంబ సభ్యుల మానవత్వం చాటుకున్నరన్నారు. సన్నాయిల శ్రీశైలం యాదవ్ మరణించిన ఆయన అవయవాల దానం చేసి బ్రతికి ఉన్నట్లే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల రైతు బంధు అధ్యక్షులు ఉజ్జయిని విద్య సాగర్ రావు, ప్రచార కార్యదర్శి వర్కాల గ్రామ సర్పంచ్ వింజమూరి రవి, సన్నాయిల పరశురాం యాదవ్, సిమర్ల కృష్ణ యాదవ్, ఉప సర్పంచ్ తిరుగుళ్ల శ్రీనయ్య, జల్లెల లచ్చయ్య, మేకల వెంకటయ్య, నల్ల వెంకటయ్య, రాశిక విష్ణు, తొడేటి రవి, సన్నాయిల మల్లేష్, వెంకటయ్య, యాదయ్య రమేష్, కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ ధర్నాకు బయల్దేరిన గీత కార్మికులు

- గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
- కేజీకేఎస్ జిల్లా అధ్యక్షులు వెంకన్న

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



హైదరాబాద్‌లోని ఇంద్ర పార్క్ వద్ద శుక్రవారం నిర్వహించిన కళ్ళు గీత కార్మికుల మహా ధర్నాకు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న ఆధ్వర్యంలో ధర్నాకు గీత కార్మికులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ఇటీవల బీసీ కుల వృత్తిదారులకు ఇచ్చిన జీవో నెంబర్ 5 ప్రకారం కళ్ళు గీత కార్మికులందరికీ లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని, సొసైటీలకు భూమి, కల్లుకు మార్కెట్ నీర, తాటి,ఈత,ఉత్పత్తుల పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయాలని తదితర సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఉప్పల గోపాల్, వేముల సత్తయ్య, బొల్లు రవీందర్‌కుమార్, తండు శంకర్, గడ్డం శంకర్, కొండా రాములు, కందికట్ల సైదులు, కొండ యాదయ్య, నర్సింగ్, శంకర్, మట్టిపల్లి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాల నుండి అద్భుతాలు

- మున్సిపల్ కమిషనర్ రమణాచారి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



వ్యర్థాల నుండి అద్భుతమైన వస్తువులను తయారు చేయవచ్చని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ. రమణాచారి అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో వేస్ట్ టూ వండర్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా నల్లగొండ పట్టణ ప్రజలు, యువత, విద్యార్థులకు వేస్ట్ టూ వండర్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వ్యర్థాల నుండి వివిధ రకాల అద్భుతమైన వస్తువులను తయారు చేయగలిగే వారు నేటి నుండి ఈ నెల 27 వరకు 9346048760, 8074623855, 9381571245 నెంబర్లకు ఫోన్ చేసి పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. గెలుపొందిన వారికి ఈనెల 30న సర్టిఫికెట్ల ప్రధానోత్సవం చేయనున్నట్లు పేర్కొన్నారు.

గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్

గణేష్ నిమజ్జనం ఏర్పాట్ల పండ్లను మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణ చారి పరిశీలించారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని వల్లభరావు చెరువు, బిమాసముద్రం ప్రాంతాల్లో జరగబోయే గణేష్ నిమర్జనం పనులను పరిశీలించి అనంతరం మాట్లాడారు. నిమజ్జనానికి తగిన ఏర్పాట్ల చేయాలని సిబ్బందికి సూచించారు. చిన్న విగ్రహాలన్నీ వల్లభాయ్ చెరువుకు, 12 ఫీట్లు గల విగ్రహాలను భీమ సముద్రానికి పంపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ అశోక్, ఏఈ దిలీప్, ఎస్సై శ్రీనివాస్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన కమిషనర్...

హరిత శుక్రవారం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ రమణాచారి వల్లభరావు చెరువు ప్రాంతంలో మొక్కలు నాటి నీటిని పట్టారు. నల్లగొండ పట్టణ ప్రజలు వారి ఇంటి పరిసరాలను శుభ్రంగా చేసుకుని నీరు నిలవకుండా జాగ్రత్త తీసుకోవాలని కోరారు.

రెవెన్యూ డివిజన్ చేయాలని దీక్ష

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి రెవెన్యూ డివిజన్ చేయాలని నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారంతో పదవరోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ రెవిన్యూ డివిజన్ చేయడం కోసం అన్ని అర్హతలు కలిగిన నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రిలే నిరాహార దీక్షలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాగిఫని అంజచారి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, జాతీయ అంబేద్కర్ యువ కేంద్రం అధ్యక్షులు గాలెంక గురుపాదం, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ ఊరుపక్క వెంకటయ్య, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కురుపాటి శ్రీను, ఉపాధ్యక్షుడు గుండెబోయిన గిరి, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా కార్యదర్శి సబ్బి అరుణ, బీజేవైఎం జిల్లా కోశాధికారి పానగంటి మహేష్, మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ గుర్తింపు ఇవ్వాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ఆయా గ్రామాలలో రాత్రనకా పగలనకా పేద ప్రజలకు వైద్య సేవలందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీ గ్రామీణ వైద్యులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపుని ఇవ్వాలని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పొనుగోటి హనుమంతరావు అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలో గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఎంపీలను గుర్తించి ఉచితంగా పారామెడికల్ ట్రైనింగ్ ఇచ్చి ప్రతి ఒక్కరికి గుర్తింపు సర్టిఫికెట్ కార్డులను అందజేయాలన్నారు. గ్రామీణ వైద్యుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే అంతవరకు పోరాడుతానన్నారు. గ్రామీణ వైద్యులు శక్తికి మించిన వైద్యం చేయకుండా, ప్రథమ చికిత్స వైద్యం మాత్రమే చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డీఎస్.రాజు, గౌరవ అధ్యక్షులు డీఎస్ఎస్ .చారి, కృష్ణారెడ్డి, వై.యాదగిరి, లక్ష్మీనారాయణ, కొండమల్లేపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు జెట్టమోని యాదయ్య, ఏరుకొండ రాము, వీ.వేమన్‌రెడ్డి, మిర్యాలగూడ అపోలో రీచ్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ పాండునాయక్, గ్రామీణ వైద్యులు నిరంజన్, శ్రీనివాస్, జానిమియా, లచ్చిరెడ్డి తదితర గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

నిర్బంధాలను ఎదుర్కొంటాం.. ఐక్యంగా పోరాడుతాం..



హాలియా

నవతెలంగాణ-హాలియా

అంగన్వాడీ టీచర్లు ఆయాలు చట్టపరంగా శాంతియుతంగా సమ్మె చేస్తుంటే పాలకు ప్రభుత్వం కుట్రలు, కుతంత్రాలు చేసి నిర్బంధాలు ప్రయోగిస్తూ సమ్మెని అనిచివేయ చూస్తున్నారని, అంగన్వాడీల సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఐక్యంగా ఉద్యమిస్తామని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం హాలియాలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు ప్రాజెక్టు పరిధిలో చేస్తున్న 12వ రోజు సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల్లో ఐక్యతతో సమ్మె చేస్తుంటే సమ్మెలో ఉన్న వారికి కూడా హాజరేస్తూ తప్పుడు సమాచారం పైకి పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. సమ్మెలో ఉన్న అంగన్వాడి టీచర్ల సెంటర్‌లపై దాడి చేసి తాళాలు పగలగొట్టారని, ప్రభుత్వం బలవంతంగా పుడ్డు తీసుకొచ్చి గ్రామపంచాయతీలో నిలువ చేస్తూ ఎవరికి ఏం పంపిణీ చేయాలో తెలవక గుడ్లు పాలు పాడవుతున్నాయని, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. సమ్మెలో ఉన్న వారితో చర్చించకుండా ప్రభుత్వానికి భజన చేసే సంఘాలతో తూతూ మంత్రంగా చర్చలు జరిపి చేతులు దులుపుకున్నారని దీనికి అంగన్వాడీ టీచర్లు ఆయాలు పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. చాలీచాలని జీతాలతో వస్తులతో జీవనం కొనసాగిస్తున్న అంగన్వాడీలకు కనీస వేతనం ప్రభుత్వ ఉద్యోగ భద్రత కల్పించాలని ఆవేదన వ్యక్తపరిస్తే మట్టి ఖర్చులకు మాత్రమే పెంచుతామని అది కూడా టీచర్ కాయకు వ్యత్యాసం చూపటం పాలకుల రాక్షతత్వానికి నిదర్శనమన్నారు వీరికి కనీస వేతనం 26,000



మిర్యాలగూడ

నిర్ణయించాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని అందించాలని ప్రమాద బీమా సౌకర్యం ఐదు లక్షలు కల్పించాలి పిఎఫ్ ఎస్ఐ ఇతర చట్టబద్ద సౌకర్యాలు కల్పించే వరకు ఇతర ప్రజాసంఘాల మద్దతుతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు అంబటి మన్నెమ్మ, సుగుణమ్మ యాదమ్మ వసుంధర, శాంతమ్మ, ఎల్లమ్మ, రజిత, పర్వీన్, అచ్చమ్మ, ప్రసన్న, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ని పర్మినెంట్ చేయాలని,కనీస వేతనాలు రూ 26



నల్లగొండ కలెక్టరేట్

వేలు ఇవ్వాలని, అదనపు పని భారాన్ని తగ్గించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం డిమాండ్ చేశారు. శుక్రవారం అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె 12వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. విజయలక్ష్మి, నల్లగొండ ప్రాజెక్టు నాయకురాలు పాదూరి లక్ష్మి, ప్రకృతాంబ, మణిరూప, కళ్యాణి, రేణుక ప్రమీల ,వాణి నాగమణి, యాదమ్మ, సముద్రమ్మ , జ్యోతి, సరితా, సునీత,తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, బీఎస్పీ రాష్ట్ర నాయకులు డాక్టర్ జె.రాజు కోరారు. మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె శుక్రవారం 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా నాయకురాలు ఇంద్రపల్లి కవిత అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పార్వతీ, మల్లేశ్వరి, నిర్మల, ప్రమీల, అరుణ, రాధాబాయి, బైరెడ్డి రాణి, సిహెచ్ సుజాత, వజ్రమ్మ, భాగ్యమ్మ, భవాని, సంధ్యా లక్ష్మి, నాగమణి, నాగలక్ష్మి, బేగం, సైదాబీ, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్: అంగన్వాడీ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ జిల్లా అధ్యక్షురాలు పొడిచేటి నాగమణి డిమాండ్ చేశారు. శుక్రవారం నాటికి అంగన్వాడీ ఉద్యోగులు చేపట్టిన సమ్మె 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వంటిపాక వెంకటేశ్వర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

చండూరు : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు దోటి వెంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం చండూర్ మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ ముందు అంగన్వాడీలు చేస్తున్న 12వ రోజు సమ్మెలో మొక్కాల మీద కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి , సిఐటియు నాయకులు అంగన్వాడి టీచర్లు ఆయాలు కేదారి, సునీత, జగదీశ్వరి, విజయనిర్మల, తార, శోభ, నాగమణి, రమణమ్మ,జ్యోతి, రాజేశ్వరి, అనూష, జంగమ్మ, సోని, రాణి తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి : అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఎస్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్ కుమార్ యాదవ్ శుక్రవారం పత్రిక ప్రకటనలో తెలిపారు.

నల్లగొండను క్షయ రహిత ప్రాంతంగా మార్చాలి

- ఫీవర్ టెస్ట్‌ల సంఖ్యను పెంచాలి
- కలెక్టర్ కర్ణన్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ జిల్లాను క్షయ రహిత ప్రాంతంగా చేయాలని సంబంధిత అధికారులు, డాక్టర్లను జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రులు, ప్రయివేటు ఆస్పత్రులు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో డాక్టర్లు సమన్వయంతో టీబీ నివారణకు కృషి చేయాలని తెలిపారు. టీబీ నివారణకుపీ హెచ్‌సీల వారిగా ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంల ద్వారా విస్తృత ప్రచారం గావించి స్పెషల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి మెడికల్ క్యాంపులో డయాబెటిక్, పోస్ట్ కోవిడ్, టీబీ కేసులు, కిడ్నీ, క్యాన్సర్, సిఒపిడి, హెచ్‌ఐవి, ఇతర వ్యాధులు ఉన్నవారిని గుర్తించి వారికి తెమడ టెస్టులు కూడా ప్రత్యేకంగా చేయాలన్నారు. డెంగ్యూ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డెంగ్యూ కేసుల విషయంలో డాక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా వైరల్ ఫీవర్ టెస్టులను పెంచాలన్నారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో డెంగ్యూ నివారణకు లేబర్ అడ్డా వర్కర్లకు, హమాలి వర్కర్లకు విధిగా పరీక్షలు చేయాలన్నారు. మునిసిపల్, పంచాయతీ, మలేరియా అధికారులు సమన్వయం చేసుకొని పనులు చేయాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో డెంగ్యూ కేసుల నివారణకు మున్సిపల్ కమిషనర్లు, డిపిఒ తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మండలాల వారిగా ఫీవర్ టెస్టుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు తగిన ప్రణాళిక ప్రకారం టీం వర్క్ చేయాలన్నారు. జిల్లాలో ముఖ్యంగా ఆరోగ్య మహిళ శిబిరాలలో ఎక్కువ సంఖ్యలో మహిళలకు అత్యధిక పరీక్షలు చేయడం శుభపరిణామం అన్నారు. ఇందుకు కృషి చేసిన డాక్టర్లను అభినందించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వోలు అన్ని రకాల టెస్టులు నిర్వహించేలా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గణేష్ మండపాల వద్ద కూడా దోమలు లేకుండా ఫాగింగ్, ఇతర పారిశుద్ధ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, తెలంగాణ రాష్ట్ర టీబీ ప్రోగ్రాం జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం, డిప్యూటీ డీ ఎమ్ అండ్ హెచ్ఓలు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ కృష్ణవేణి, డాక్టర్ అరుంధతి, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, నల్లగొండ జిల్లా జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం డాక్టర్ స్టెల్లా, డాక్టర్ శ్రీగుణ, మోత్కూరు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మిగిలిన సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ, సూర్యపేట జిల్లాలలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న ఐదు నుంచి తొమ్మిదవ తరగతి సీట్లను భర్తీ చేయడానికి ఈనెల 23న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ఆర్ సీఓ అరుణకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యార్థులు తమ వివరాలను రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. ఖాళీ సీట్లన్నీ ఎస్సీ విద్యార్థులతోనే భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. వీటి జి సెట్ -2023, బీఎల్‌బీ సెట్ -2023 పరీక్షలలో వచ్చిన మార్కుల ఆధారంగా ఖాళీలు నింపబడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు సూచించిన తేదీన సూర్యాపేటలోని కొత్త ఫైర్ స్టేషన్ పక్కన గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నందు హాజరు కావాలని తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర, బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో తాత్కాలిక పద్ధతిన అతిథి ఆధ్యాపకులుగా, పనిచేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆర్‌సీఓ షకీన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పీజీ, బీఈడీ అర్హత కలిగి ఉండాలని తెలిపారు. అభ్యర్థులను మెరిట్, డెమో ఆధారంగా ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 26వ తేదీలోపు జిల్లాలో గల ప్రాంతీయ సమన్వయ అధికారి కార్యాలయం నందు బయోడేటా జిరాక్స్ ప్రజలను అందజేయాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 08682 - 224566 ను సంప్రదించాలన్నారు.

పెంచిన వేతనాలు ఏరియర్స్‌తో సహా చెల్లించాలి

- 28 నుండి మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-చండూరు



మధ్యాహ్న భోజన కార్మికులకు జీవో నెంబర్ 8 ప్రకారం పెంచిన వేతనాలు ఏరియర్స్‌తో సహా సెప్టెంబర్ 27 లోపు చెల్లించని యెడల, మధ్యాహ్న భోజన కార్మికులు ఈనెల 28 నుండి నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నారని సీఐటీయూ జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయగౌడ్ అన్నారు. శుక్రవారం చండూరు మండల తహసీల్దార్ రవీందర్‌రెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు పెంచిన రెండువేలతో కలిపి నెలకు 3000 రూపాయలు ఇంతవరకు కార్మికుల అకౌంట్లో జమ కాలేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కొత్త మెనూ ప్రకారం రేట్లు పెంచి బడ్జెట్ విడుదల చేయాలని, అవసరమైన చోట వంట సామాగ్రి సబ్సిడీపై గ్యాస్ కాటన్ యూనిఫామ్స్ ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల కార్యదర్శి ముత్తవాని, మండల ఉపాధ్యక్షులు పల్లె కవిత, కట్టహిందూ, సీత యాదమ్మ, మద్ది లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహా ధర్నాను విజయవంతం చేయండి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 26న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక డిపో గేట్ ఎదుట మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం కంటే ముందు ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2017, 2021 పెండింగ్ పే స్కేల్‌ను వెంటనే చేయాలని, ఆర్‌పీఎస్ 2013 ఏరియర్స్ బాండ్స్‌ను ఇప్పటివరకు వడ్డీతో చెల్లించాలన్నారు. 2023 జూలై డీఏను అమలు చేయాలని, 9 డీఏ ఏరియర్స్ చెల్లించాలన్నారు. సిసిఎస్ కు చెల్లించాల్సిన డబ్బులు వడ్డీతో సహా చెల్లించాలన్నారు. చేస్తున్న రికవరీలను ప్రతినెల చెల్లించాలన్నారు. పిఎఫ్, ఎస్ఆర్‌బిఎస్, ఎస్‌బీటీలకు బకాయిలను చెల్లించాలన్నారు. రిటైర్ అయిన వారికి బకాయి ఉన్న డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్, ఎస్‌డబ్ల్యూఎఫ్, టీకేయూ ఆధ్వర్యంలో ఈ మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహా కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి, లక్ష్మీనారాయణ, ఎస్‌డబ్ల్యూఎఫ్ రీజినల్ నాయకులు కృష్ణా, వినయ్‌కుమార్, రాములు, బాలయ్య, జానయ్య అన్న మేరి తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-చిట్యాలటౌన్



తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ గౌడ కులస్తుల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలం గౌడ సంఘం అధ్యక్షులు కూనూరు దాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని గౌడ పెద్దలు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గీత కార్మికుల సంక్షేమానికి ఎంతో కృషి చేస్తుందని, ఇప్పటికే ఐదు లక్షలకు పెంచిందని, మూసి ఉన్న కల్లు దుకాణాలను తెరిపించిందన్నారు. నీరా ప్లాంటును ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. చిట్యాల మండల కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 20 లక్షల రూపాయల నిధులు కేటాయించామన్నారు. వచ్చే నెల ఒకటో తేదీన ఆదివారం శంకుస్థాపన కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రెగులగడ్డ నరసింహగౌడ్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, కొండ లక్ష్మయ్య గౌడ్, కరుణాకర్ గౌడ్, నాగయ్య గౌడ్, చిన్న స్వామిగౌడ్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డుదారులందరూ ఈ కేవైసీ చేయించుకోవాలి

- డీఎస్ఓ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-చిట్యాలటౌన్



రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఆయా దుకాణాల వద్ద ఈ కేవైసీని తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా పౌరసరఫల శాఖ అధికారి వీ. వెంకటేశ్వర్లు అన్నారు. చిట్యాలలోని 3, 4 రేషన్‌షాపులను శుక్రవారం డీఎస్ఓ తనిఖీ చేశారు. లబ్దిదారుల ఈ కేవైసీ చేస్తున్న విధానాన్ని ఆయన దుకాణాల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డుల్లో పేర్లున్న ప్రతి ఒక్కరు రేషన్ దుకాణాల్లో వేలిముద్ర వేసి ఈ కేవైసీ చేయించుకొని వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. ప్రతి డీలరు కూడా తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల ప్రకారం కార్డుదారుల ఈ కేవైసీ సంబంధిత రేషన్ దుకాణలలో కుటుంబ సభ్యుల వివరాలు నమోదును తప్పనిసరిగా చేయించాలని సూచించారు. ఈనెల 30 వరకు అన్ని ప్రభుత్వ చౌక ధరల దుకాణాలు తెరిచి ఉంచి ఈ కేవైసీ చేయవలసిందిగా డీలర్లను ఆదేశించారు. ప్రభుత్వ చౌక ధరల దుకాణాలు తెరవని డీలర్లపై చర్యలు తీసుకోబడ్తాయన్నారు.. ఈ విషయాన్ని కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డీఎస్ఓ వెంట సివిల్ సప్లై ఆర్ఐ లింగస్వామి, స్థానిక రేషన్ డీలరు హేమలత ఉన్నారు.

లింగయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తిప్పర్తి మండలం కంకణాలపల్లి గ్రామపంచాయతీ సిబ్బంది పేర్ల లింగయ్య అనారోగ్యం కారణంగా గురువారం మరణించాడు. అతని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం లింగయ్య అంత్యక్రియలల్లో మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, వెంటనే ప్రభుత్వం లింగయ్య కుటుంబానికి ఇన్సూరెన్స్ అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నుండి దాహన సంస్కారాలకు ఇచ్చే డబ్బులను గ్రామపంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో లింగయ్య కుటుంబానికి ఎన్డి సిసిబి డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, కంకణాలపల్లి సర్పంచ్ కొన జానయ్య, యూనియన్ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మన్నెం మల్లయ్య, కాసాని సైదులు, చిట్టిమళ్ళ బిక్షం, విశ్వనాథ శ్రీనివాస్ చారి, అంజయ్య, సూరారం, కృష్ణయ్య, లాలయ్య, నాగరాజు, పర్షరాములు, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

సాదా సీదాగా సర్వ సభ్య సమావేశం

నవతెలంగాణ-త్రిపురారం



సాదా సీదాగా మండల సర్వ సభ్య సమావేశం కొనసాగింది. శుక్రవారం త్రిపురారం మండల పరిషత్తు కార్యాలయం ఎంపీపీ అనుముల పాండమ్మ అధ్వర్యంలో నిర్వహించిన సర్వ సభ్య సమావేశంకు జెడ్పీ వైస్ చైర్మెన్ ఇరిగి పెద్దలు పాల్గొన్నారు. ఈ సమావేశంకు అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ హాజరు కాలేదు. పలువురు ప్రజా ప్రతినిధులు మిషన్ భగీరథ నుండి గ్రామాలకు సరిగా నీరు రావడం లేదని సంబంధిత అధికారులపై కొందరు ప్రజా ప్రతినిధులు ఆ సహనం వ్యక్తం చేశారు. ఈ శాఖ అధికారులు ఎన్ని సార్లు నీటి సమస్య గురించి చెప్పినా అసలు పట్టించుకోవడం లేదు అని గట్టిగ నిలదీశారు. ఈ సంధ్బంగా మార్కెట్ చైర్మెన్ మర్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ అధికారులు కూడా సమస్యను ప్రజా ప్రతినిధులపై వేసి చేతులు దులుపుకోవడం మాని ఆ సమస్యలు పరిష్కారం అయ్యేలా చొరవ తీసుకావాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ భారతీ, వైస్ ఎంపీపీ మట్టయ, పాక్స్ చైర్మెన్ జయ రాంనాయక్, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
సూర్యాపేట
శనివారం | సెప్టెంబర్ 23. 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో చేరిన టెక్నో డీడీఐటీ చైర్మెన్ దామోదర్

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని ఈటూరు గ్రామానికి చెందిన టెక్నో డీడీఐటీ చైర్మెన్ వంగూరి దామోదర్, ఎంపీటీసీ చింతారెడ్డి రాజగోపాల్ సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఆయనతో పాటు వివిధ పార్టీల నుండి దాదాపు 50 మంది పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాల వల్లనే ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కన్నెబోయిన లింగయ్య, కన్నెబోయిన పెదఉప్పలయ్య, గంగి అవిలయ్య,కడారి లింగమల్లు, కన్నెబోయిన రమేష్ ,చిన్న ఉప్పలయ్య, గుడిగ పవన్, సైదులు,రాజు, నర్సింహ, సోమయ్య,నరేష్ పాల్గొన్నారు.



కారెక్కిన ఆటో యూనియన్ డ్రైవర్లు

నవతెలంగాణ-చింతలపాలెం

ఆటో యూనియన్ డ్రైవర్లు మాజీ ఎంపీటీసీ అమరబోయిన శ్రీనివాస్‌యాదవ్ అధ్వర్యంలో కాంగ్రెస్‌ను వీడి శుక్రవారం కారెక్కారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో చింతలపాలెం ఏఐటీయూసీ (కాంగ్రెస్) ఆటో యూనియన్‌కు చెందిన 30 కుటుంబాలు బీఆరఎస్‌లో చేరాయన్నారు.ఎమ్మెల్యే నాయకత్వ లక్షణాలు, పరిపాలన విధానం, ఈ నాలుగేండ్లలో సాధించిన అద్భుతమైన అభివృద్ధి, ఇంటింటికి అందిస్తున్న సంక్షేమ పథకాలు చూసి పార్టీలో చేరామన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చంద్రకళ సైదిరెడ్డి, నియోజకవర్గ నాయకులు అమీర్ సాబ్, తదితరులు పాల్గొన్నారు.





మంచినీరు రావడం లేదని ఎమ్మెల్యే కాన్వాయ్‌ను అడ్డగించేందుకు యత్నం

- పలువురు మహిళలు, యువకుల అరెస్టు

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఐదారు నెలల నుండి మంచినీళ్లు అరకొరగా వస్తున్నాయని, పది రోజులుగా అసలే రావడంలేదని ఆగ్రహించిన పలువురు గ్రామస్తులు ఖాళీ బిందెలతో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశారు.ఈ సందర్భంగా సర్వసభ్య సమావేశం అనంతరం గృహలక్ష్మి లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమానికి వస్తున్న ఎమ్మెల్యే కాన్వాయ్‌కు అడ్డం వచ్చిన యువకులను, పోలీసులు అప్రమత్తంతో అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.మహిళలను ఎమ్మెల్యేకు అడ్డుపడకుండా పక్కకు నెట్టి వేశారు.దీంతో మహిళలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు.తమకు మంచినీళ్లు రావడం లేదని ఎన్ని మార్లు అధికారులకు గ్రామపంచాయతీకి చెప్పిన ఫలితం శూన్యమైందని వర్షాకాల సీజన్‌లోనే ఇలా ఉంటే వేసవికాలంలో ఎలా అని అంటున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తమకు మంచినీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

వట్టె రేణుకకు పరామర్శ

నవతెలంగాణ-సూర్యాపేట

ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్యయాదవ్ సతీమణి, 13 వ వార్డు కౌన్సిలర్ వట్టే రేణుక యాదవ్‌ను మాజీ కౌన్సిలర్లు శుక్రవారం పరామర్శించారు.స్థానిక గాంధీనగర్ లోని ఆమె నివాసానికి చేరుకున్న అనంతరం వారు మాట్లాడారు. ఆరోగ్యం బాగా చూసుకోవాలని మనోధైర్యం కల్పించారు.



పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు, డాక్టర్ రామ్మూర్తియాదవ్ సతీమణి, అడ్వకేట్,మాజీ కౌన్సిలర్ ఊర గాయత్రి, పోలేబోయిన నర్సయ్య సతీమణి, మాజీ కౌన్సిలర్ రాధిక, స్థానిక మహిళలు ఉన్నారు.

మాదక ద్రవ్యాలను నియంత్రించాలి

నవతెలంగాణ-మునగాల

విద్యార్థులు, యువత ముందు చూపుతో మాదకద్రవ్యాల నియంత్రణ సాధ్యమని ఎస్సై లోకేష్ అన్నారు, శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో మాదకద్రవ్యాల నియంత్రణ కోసం డీవైఎఫ్ఐ రూపొందించిన స్టిక్కర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో చిన్న వయసులోనే విద్యార్థి యువత మాదక ద్రవ్యాలు మత్తు పానీయాలకు అలవాటు పడడం బాధాకరమన్నారు.నిషేధిత గంజాయి లాంటి మత్తు మందులు తీసుకుంటూ తమ ఆరోగ్యాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కుటుంబవ్యవస్థ ఆగం కావడానికి కారణం అవుతున్నారన్నారు.డీవైఎఫ్ఐ లాంటి యువజన,విద్యార్థి సంఘాలు సామాజిక బాధ్యతతో మాదకద్రవ్యాలు,మత్తు పదార్థాలపై అవగాహన కల్పించేందుకు ముందుకు రావాలని సూచించారు. ద్విచక్ర వాహనాలకు స్టిక్కర్లు అంటిస్తూ ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి గడ్డం వినోద్,నాయకులు దేవరం శ్యామ్ సుందర్‌రెడ్డి, ఎస్ఐ కృష్ణమూర్తి సిబ్బంది జానీ, రాంబాబు, లక్ష్మణ్,ఈశ్వర్, ఏఆర్ కానిస్టేబుల్ మామిడి థ్రిల్లర్ మంజు, డీవైఎఫ్ఐ నాయకులు సిరికొండ రాకేష్, కటికోళ్ల ప్రదీప్, సిరికొండ నవీన్, మండవ పవన్ పాల్గొన్నారు.





పేదలకు గృహలక్ష్మీ పథకం ఒక వరం

నవతెలంగాణ-తుంగతుర్తి

నిరుపేదలకు గృహలక్ష్మీ పథకం ఒక వరంలాంటిదనిఎమ్మెల్యేగాదరి కిషోర్‌కుమార్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకం పత్రాలను జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికాయుగంధర్‌రావుతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం ఇళ్లు లేని నిరుపేదలకు వరంగా మారిందన్నారు.మండలవ్యాప్తంగా మొదటి విడతలో 410 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి పట్టాలను అందించామని, త్వరలోనే మరో విడతతో మరికొందరికి పంపిణీ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్, ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు,ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ రజాక్, డీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కేతిరెడ్డి గోపాల్‌రెడ్డి, వైసిపి మట్టపల్లి శ్రీశైలంయాదవ్, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య, దొంగరి శ్రీను, మహిళా కమిటీ మండల అధ్యక్షులు కమిటీ లక్ష్మి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, కటకం వెంకటేశ్వర్లు, తుంగతుర్తి ఎంపీటీసీ చెరుకు సృజనా పరమేష్, గుండగాని రాములు గౌడ్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్తలకే సంక్షేమపథకాలు

నవతెలంగాణ-చిలుకూరు

బీఆర్ఎస్ కార్యకర్తలకెసంక్షేమ పథకాలు అందుతున్నాయని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జే.నర్సింహారావు విమర్శించారు.శుక్రవారం మండలంలోని బేతవోలు గ్రామంలో జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నామని గొప్పలు చెప్పడం తప్ప ఆచరణలో జరగడం లేదన్నారు.ఈ కార్యక్ర మంలో మండల కార్యదర్శి నాగాటి చిన్నరాములు, బత్తిని వెంకటయ్య, బుడిగం రామారావు, పిల్లి వీరమల్లు, లింగయ్య, అమరబోయిన కృష్ణ,గట్టు లింగయ్య పాల్గొన్నారు.



సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఐటీ హబ్

- అక్టోబర్ 2న మంత్రి కేటీఆర్‌తో ప్రారంభం

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో యువత ఎప్పుడా అని ఎదురు చూస్తున్న ఐటీ హబ్ సూర్యాపేటలో ఏర్పాటు కానున్నది.ఇందుకు గాను పాత కలెక్టరేట్ భవనాన్ని ఐటీ హబ్‌గా మార్చనున్నారు. ఈ మేరకు విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఇందుకు గాను ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు. ప్రధానంగా ఎప్పటి నుంచో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం జిల్లా కేంద్రవాసులకు అందని ద్రాక్షగా మారింది. ఇందుకు సంబంధించి చదువుకున్న విద్యార్థులకు స్థానికంగా అవకాశాలు లేకపోవడంతో హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి నగరాలకు వెళుతున్నారు.మధ్య తరగతి, సాధారణ విద్యార్థులకు ఐటీ ఇప్పటికీ కలగానే ఉంది.యువకులు ఐటీపై పట్టు సాధించేందుకు సమయం, ఆర్థికంగా కూడా ఖర్చులు చెల్లించాల్సిన నేపథ్యంలో నియోజకవర్గంలోని యువతకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై గట్టి పట్టు సాధించేందుకు, విద్య ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు గాను ఐటీ హబ్ ఏర్పాటు గురించి నిక్షిప్తంగా గమనించిన మంత్రి జిల్లా కేంద్రంలో హబ్ ఏర్పాటుకు పూనుకొని ఆ దిశగా అడుగులేస్తున్నారు. ఇందులో భాగంగా ఇటీవలే జూమ్ మీటింగ్ ద్వారా సూర్యాపేటలో ఐటీటవర్ ఏర్పాటు గురించి అమెరికాలోని ఆయా ఐటీ కంపెనీ ప్రతినిధులతో మంత్రి జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. రెండు రాష్ట్రాలకు వారధిగా ఉన్న సూర్యాపేటలో త్వరలో ఐటీ టవర్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికార యంత్రాంగాన్ని మంత్రి ఆదేశించారు. అన్ని రంగాలలో అభివృద్ధి పరంగా దూసుకు పోతున్న సూర్యాపేట ఐటీ హబ్ లాంటి మరో మణిహారం రానుంది.స్థానిక పాత కలెక్టర్ కార్యాలయంలో ఐటీ టవర్‌ను రానున్న వారం పది రోజుల్లో ఏర్పాటు చేసేందుకు మంత్రి నేతృత్వం లోని అధికార అధికార యంత్రాంగం యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఆరు కంపెనీలు తమ కార్యకలాపాలు నిర్వహించేందుకు, తొలి దశలో ఆ కంపెనీలు 200 ఉద్యోగాలను ఇచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేసినట్లు మంత్రి పేర్కొంటున్నారు. ప్రస్తుతం పాత కలెక్టరేట్‌లో తాత్కాలికంగా ఐటీ హబ్ కార్యకలాపాలకు మౌలిక వసతులను సమకూర్చనున్నారు. ఈ మేరకు మంత్రి శుక్రవారం అధికారులతో కలిసి పాత కలెక్టరేట్‌ను పరిశీలించారు.తక్షణం భవనంలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఆదేశాలిచ్చారు.ఈ నెలాఖరులో లేకపోతే అక్టోబర్ 2న



ఐటీ,పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ఐటీ హబ్‌ను ప్రారంభించుకోవడానికి సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.ఐటీహబ్‌తో పాటు పట్టణంలోని దోబీఘాట్ ,రూ.30 కోట్లతో నిర్మించనున్న రోడ్లు, డ్రయినేజీలు, ఇమాంపేటలో నిర్మిస్తున్న మల, మూత్రశుద్ధి కేంద్రం శంకుస్థాపనలతో పాటు రూ.80 కోట్లతో నిర్మించిన మురుగునీటి శుద్ధికేంద్రం, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రాంభించనున్నట్టు తెలుస్తుంది.ఈ మేరకు అధికారులు కూడా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.పాత కలెక్టరేట్ భవనంలో ప్రారంభం కానున్న సూర్యాపేట ఐటీ హబ్ లో ఏర్పాటు కానున్న కంపెనీల్లో ఉద్యోగాల భర్తీకి భారీ జాబ్ మేళా పోస్టర్‌ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి శుక్రవారం పట్టణంలో అధికారులతో కలిసి ఆవిష్కరించారు.సూర్యాపేట లో ప్రారంభం కానున్న ఐటీ హబ్ లో 9 కంపెనీలలలో ఉద్యోగాల భర్తీకి భారీ జాబ్ మేళాను సెప్టెంబర్ 26న తెలంగాణ అకాడెమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళాను నిర్వహించనున్నారు. సూర్యాపేటలోని సదాశివరెడ్డి ఫంక్షన్‌హాలులో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు జరిగే జాబ్ మేళాను బీటెక్ చదివిన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోని ఉపాధి అవకాశాలు పొందాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో టీఎస్ఐఐసీ ఎండి నర్సింహ రెడ్డి, టాస్క్ డైరెక్టర్ శ్రీకాంత్ సిన్హా, ఐటీ డైరెక్టర్ రంగినేని విజయ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

లక్ష్యంతో పని చేయాలి: ఎస్పీ



నవతెలంగాణ-పెన్‌పహాడ్

లక్ష్యంతో పని చేయాలని, సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ రాజేంద్రప్రసాద్ అన్నారు.పోలీస్‌స్టేషన్ల తనిఖీలలో భాగంగా శుక్రవారం ఆయన పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. టర్న్ ఔట్‌ను, సిబ్బంది కిట్టును పరిశీ లించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లోని పరిసరాలను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ డైరీని తనిఖీ చేసి మండలంలో తరచుగా నమోదవుతున్న నేరాలు, ఫిర్యాదుల తీరుతెన్నులు, కేసుల స్థితిగతులు మొదలగు అంశాలను పరిశీలించారు. నాణ్యమైన వేగవంతమైన దర్యాప్తు చేయాలని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం గ్రామ రిజిస్టర్లు, హిస్టరీ షీట్స్, రౌడీషీట్స్, సస్పెక్ట్ షీట్స్, పెండింగ్ కేసు ఫైల్స్, కోర్టు డ్యూటీ విధులను, రిసెప్షన్ విధులు, బ్లూ కోట్ విధులు, పెట్రో కార్ విధులు, కేసుల అంతర్జాల నమోదు, సీసీ కెమెరాల పని తీరు, సెక్షన్ విధులు, పోలీసు పని విభాగాలు, అమలౌతున్న పని విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు విధులు, ఫంక్షనల్ వర్టికల్ విభాగాలను సమర్థవంతంగా నిర్వర్తించడం వల్ల పోలీస్ సేవలు వేగంగా ప్రజలకు అందు తాయన్నారు.ఫిర్యాదులపై వేగంగా స్పందించి ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని కేసులు పెండింగ్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకుని తరచూ తనిఖీలు చేస్తూ రక్షణ కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ ఎస్ఐ నర్సింగ్ వెంకన్న, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేద లబ్దిదారులకే దళితబంధు వర్తింపజేయాలని ధర్నా

నవతెలంగాణ-నూతనకల్

నిరుపేద లబ్దిదారులకే గృహలక్ష్మి, దళితబంధు పథకాలను వర్తింపజేయాలని మండల పరిధిలోని యడవల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాలకు చెందిన ప్రజలు శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలలో లబ్ధిపొందిన వారి నుండి కొంతమంది నాయకులు మామూళ్లు వసూలు చేస్తున్నారని, మామూలు ముట్ట చెప్పిన వారికే సంక్షేమ పథకాలు వర్తించేలా ఆ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అలా జరగకుండా ఇకనైనా జిల్లా ఉన్నతస్థాయి అధికారులు స్పందించి నిరుపేదలైన లబ్దిదారులకే దళితబంధుగాని, గృహలక్ష్మిగాని, బీసీబంధుగాని వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గాజుల సురేందర్, జానయ్య, రాజు,సతీష్, నాగరాజు, సుకుమార్, పరమేష్,లలిత, కృష్ణయ్య, పద్మ, శ్రీను, గంగరాజు, లింగయ్య, రంగయ్య,సైదమ్మ, పూలమ్మ సూరమ్మ, రాంబాబు, కవిత తదితరులు పాల్గొన్నారు.



తల్లిదండ్రుల ట్రిబ్యునల్ కమిటీ సమావేశం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం తల్లిదండ్రుల సంరక్షణ ట్రిబ్యునల్ కమిటీ సమావేశం ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చింతలపాలెం మండలం దొండపాడు గ్రామ నివాసి పెనుగొండ వెంకటనర్సమ్మ లేటు వెంకటేశ్వర్‌రెడ్డి ముగ్గురు కుమారులు ఉన్నారు. వెంకట నరసమ్మ ఆర్డీవోకు సమర్పించిన దరఖాస్తు పరిశీలించి సమస్య విన్న తదుపరి ముగ్గురు కుమారులు రూ.5 లక్షలివ్వాలని,పెద్దకుమారుడు పెనుగొండ నాగిరెడ్డి తల్లిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ట్రిబ్యునల్ సభ్యులు తీర్మానం చేశారు.అదేవిధంగా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామానికి చెందిన జుట్టు కొండ నారాయణమ్మ చేసిన ఫిర్యాదును పరిశీలించిముగ్గురు కుమారులు వారు కూడా ప్రతి సంవత్సరం ఒక్కొక్కరుపదిహేను వేల రూపాయలు చొప్పున ముగ్గురు కలిపి సంవత్సరానికి రూ.45 వేల భరణం తల్లికి చెల్లించాలని, అదేవిధంగా తల్లి సంరక్షణ బాధ్యతను ముగ్గురు కొడుకులుచూసుకోవాలని కమిటీ తెలియజేసింది .ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ లు మరియు వయోవృద్ధుల ట్రిబ్యునల్ సభ్యులు ధర్మోరి వెంకటేశ్వర్లు,దొంత గాని సత్యనారాయణ, మేడ లావణ్య, డిప్యూటీ తహసీల్దార్ శ్రీధర్ పాల్గొన్నారు.

విజయకుమార్ మృతి తీరని లోటు

నవతెలంగాణ-కోదాడరూరల్

ఒక్కవంతుల విజయకుమార్ మృతి కోదాడ బార్ అసోసియేషన్‌కు తీరని లోటు అని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జున రావు, ఉపాధ్యక్షుడు గాలి శ్రీనివాస్ నాయుడు అన్నారు.బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది, బీఆర్ఎస్ నాయకుడు వక్కవంతుల విజయ కుమార్ అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందారు.ఆయన మృతికి సంతాపంగా విధులు బహిష్కరించి, సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే వామపక్ష భావజాలం తో విద్యార్థి రాజకీయాలలో చురుకుగా పాల్గొన్న ఆయన తదనతరం మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొ న్నారన్నారు. ప్రస్తుత సీఎం కేసీఆర్, మంత్రి జగదీశ్‌రెడ్డి సహచరుడిగా కోదాడ ప్రాంతంలో మలిదశ ఉద్యమ వ్యాప్తికి కృషి చేశారన్నారు ఆయన చిత్రపటానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జున రావు, ఉపాధ్యక్షుడు గాలి శ్రీనివాస్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి సాధు శరత్‌బాబు, కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు ఎలక సుధాకర్‌రెడ్డి, ఎస్ఆర్‌కెమూర్తి, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, వేజెల్ల రంగారావు, తమ్మినేని హనుమంతరావు, సిలివేరు వెంకటేశ్వర్లు, పాలేటి నాగేశ్వర రావు, ఈదుల కృష్ణయ్య, గట్ల నర్సింహారావు, జూనియర్ న్యాయవాదులు పూలమాలలేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



సీఎం కేసీఆర్ పాలన చూసి బీఆర్ఎస్‌లో చేరికలు

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి

ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అన్నారు.శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 మంది పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ నజీర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే,జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగంధర్‌రావు సమక్షంలో పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు,నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్‌రావు, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్,బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, నాయకులు పులుసు యాదగిరి, కటకం వెంకటేశ్వర్లు ,తునికి సాయిలు, గోపగాని రమేష్‌గౌడ్,గోపగాని శ్రీను, చెరుకు పరమేష్ పాల్గొన్నారు.



25న ధర్నాను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ నేరేడుచర్ల

ఈనెల 25న సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయం అరిబండి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలన్నీ బీఆర్ఎస్ కార్యకర్తలకే దక్కుతున్నాయని, ఇది కేవలం రాజకీయ లబ్ధి కోసమే చేస్తున్నారన్నారు.అర్హులైన వారిని గుర్తించకుండా కేవలం బీఆర్ఎస్ మండల, జిల్లా స్థాయి నాయకుల ఇండ్లలోనే లబ్ధిదారుల లిస్టు తయారవుతుందని విమర్శించారు.దీనిని సీపీఐ(ఎం) ఖండిస్తుందన్నారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు,సంక్షేమ పథకాలు అర్హులకు అందని ద్రాక్షగానే మిగిలాయన్నారు.జిల్లావ్యాప్తంగా మండలకేంద్రాల్లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇంతవరకు అర్హులకు ఇవ్వలేదన్నారు.నిజమైన లబ్దిదారులకు వెంటనే ఇవ్వాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం మహిళా బిల్లును కేవలం రాజకీయ లబ్దికోసమే తీసుకొచ్చిందని, రానున్న ఎన్నికల్లో బీజేపీకి ఓటమి తప్పదనేభయంతో ముందస్తుగానే బిల్లు తీసుకొచ్చిందన్నారు. జనగణన,నియోజకవర్గాల పునర్విభజన తర్వాతనే బిల్లు అమలవుతుందని పేర్కొన్నారు. షరతులు విధించిందని బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే 2024 ఎన్నికల్లోనే మహిళ రిజర్వేషన్ల బిల్లు అమలు అయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు.బీజేపీ,బీఆర్ఎస్‌లు అంతర్గత ఒప్పందం ప్రకారమే ఎన్నికల్లో వెళ్తున్నాయని, తెలంగాణ ప్రజలు పోరాట స్ఫూర్తి కలిగిన వారన్నారు.రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు, కేంద్రంలోని బీజేపీకి పతనం తప్పదని హెచ్చరించారు.ఈ సమావేశంలో పార్టీ పట్టణ, మండల కార్యదర్శులు కొదమగుండ్ల నగేష్, సిరికొండ శ్రీను, కుంకుతిరుపతయ్య, మర్రి నాగేశ్వర్‌రావు, పాతూరి శ్రీనివాసరావు, పటాన్‌జానీ పాల్గొన్నారు.



వినాయకుని అనుగ్రహం అందరిపై ఉండాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

అన్ని విఘ్నాలు తొలగి అన్ని కార్యాలు సిద్ధించాలని,వినాయకుని అనుగ్రహం అందరిపైనా ఉండాలని ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ అన్నారు.శుక్రవారం తిరుమలగిరి పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడి వద్ద ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నిశుభాలకు,కార్యాలకు ఆరంభ సూచికైన ఆరాధ్య దైవమైన అది దైవం గణనాథుడి దీవెనలతో పాడి పంటలు,ప్రకృతి మరింత అభివృద్ధి మరియు శుభకరంగా ఉండాలని ఆయన అన్నారు. రాబోయే కాలంలో సకల విఘ్నాలు తొలగి సుఖ,సంతోషాలతో,అష్టఐశ్వర్యాలతో,ఆయురారోగ్యాలతో ప్రజలందరూ విలసిల్లాలని ఆ గణనాథుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. సూర్యాపేట జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి సోమనర్సయ్య మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి,సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, ప్రజలలో ఉంటూ ప్రజా రంజక పాలన సాగిస్తున్న ఎమ్మెల్యేను ప్రజలు మరిచిపోరన్నారు.గణపతి దేవుని ఆశీస్సులతో పాటు ప్రజలు మళ్లీ ఆశీర్వదించి భారీ మెజార్టీతో విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల వైస్‌చైర్మెన్ రఘునందన్‌రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, కందుకూరి లక్ష్మయ్య పట్టణఅధ్యక్షులు తిరుమణి యాదగిరి, తునికిపాటిరాంబాబు,కిరాణా మర్చంట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



అర్హులకు సంక్షేమ పథకాలందించాలని వినతి

నవతెలంగాణ-మఠంపల్లి

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు ఇవ్వాలని శుక్రవారం సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్, శాగంరెడ్డి జగన్మోహన్‌రెడ్డి,సయ్యద్‌రన్‌మియా, పొడిచెట్టి రాము,ఆర్.వినోద్ తదితరులు పాల్గొన్నారు.



పత్తి, వరి పంటలు పరిశీలన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని గాజులమల్కాపురం గ్రామంలో పత్తి, వరి పంటలను గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్తల బృందం శుక్రవారం పరిశీలించింది.ఈ సందర్భంగా పత్తి పంటలో రసం పీల్చే పురుగులైన పెనుబంక, పచ్చదోమ, పిండినల్లి ఉన్నట్టు గమనించారు.సస్యరక్షణ శాస్త్రవేత్త డి.ఆదర్శ్ మాట్లాడారు.వీటి నివారణకు ఫ్లోనికామిడ్ ఎకరానికి వంద గ్రాములు లేదా ఆసిఫేట్ ఎకరానికి 300 మిల్లీ లీటర్లు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలని తెలిపారు.కేవీకే మృత్తిక శ్రాస్తవేత్త ఎ.కిరణ్ మాట్లాడుతూ మెగ్నీషియం దాతులోపం ఉందని, దీని నివారణకు పది గ్రాములు లీటరు నీటికి మెగ్నీషియం సల్ఫేట్ పిచికారీ చేయాలన్నారు.ఆకుఎండు తెగులు, ఆకుచుట్టు పురుగు ఉన్నట్టుగమనించామని కేవీకే సేద్య విభాగ శాస్త్రవేత్త డి.నరేశ్ తెలిపారు.దీని నివారణకు బ్యాక్టీరియామైసిన్ ఎకరానికి 100 గ్రాములు, కార్టప్ హైడ్రోక్లోరైడ్ ఎకరానికి 400 గ్రాములు పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మనోజ్, రైతులు వెంకటరెడ్డి, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'స్క్రీనింగ్ కమిటీ సభ్యులుగా కోమటిరెడ్డి హర్షనీయం'

● పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ స్క్రీనింగ్ కమిటీ (కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ చేసే కమిటీ) సభ్యులుగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని నియమించడం హర్షనీయమని పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయం ఇందిరాభవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డిని అతి ముఖ్యమైన స్క్రీనింగ్ కమిటీ సభ్యులుగా నియమించడం ప్రతి కార్యకర్తకు సంతోషకరమైన విషయమని ఇటు నియామకం చేసిన అధిష్టానానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణా రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరి ప్రసాద్, సీనియర్ నాయకులు నుంచు నాగయ్య, అందె నరేష్ పాల్గొన్నారు.

సమ్మె నోటీసులిచ్చిన మధ్యాహ్న భోజన కార్మికులు

నవతెలంగాణ-ఆలేరు టౌన్



తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ శుక్రవారం మధ్యాహ్నభోజన కార్మికులు ఎంఈఓ కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా పెంచిన వేతనాల చెల్లింపుకు బడ్జెట్ విడుదల చేయాలని, కొత్త మేనూకు బడ్జెట్ కేటాయించాలని, పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని, మధ్యాహ్న భోజనం పథకం నిర్వహణ అక్షయపాత్రకు అప్పజెప్పడాన్ని విరమించాలని ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ మధ్యాహ్న భోజన కార్మికులు, సీఐటీయూ జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ ఆధ్వర్యంలో సమ్మెనోటీసులను అందజేశారు. తమ సమస్యల పరిష్కారానికి సెప్టెంబర్ 28వ తేదీ నుండి నిరవధిక సమ్మెకి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్మికులు, యశోద, రామ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

● ఎస్ఎఫ్ఐ ఉమ్మడిరాష్ట్ర మాజీ అధ్యక్షుడు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ - భువనగిరి



పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్‌లను వెంటనే విడుదల చేయాలని, చేయని ఎడల తిరుగుబాటు తప్పదని ఎస్ఎఫ్ఐ మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి మల్లేశం అన్నారు. శుక్రవారం భువనగిరి జిల్లా కేంద్రంలో ఆ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ ను విడుదల చేయాలని చేపట్టిన దీక్ష సాయంత్రం వరకు కొనసాగించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి నేటి వరకు తెలంగాణలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సకాలంలో ప్రభుత్వం స్కాలర్షిప్ప విడుదల చేయక నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థి జీవితాలతో ఆటలు ఆడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో రూ.5117 కోట్ల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ పెండింగ్ లో ఉన్నదని తెలిపారు. ఎలక్షన్ల్ లో మాత్రమే హామీలు ఇస్తారు తప్ప వాటిని అమలు పరిచేపరిస్థితి లేదని వారన్నారు. ఈ యొక్క ఫీజు దీక్ష కార్యక్రమానికి, వందలాది మంది విద్యార్థిని ,విద్యార్థులు కళాశాల లెక్చరర్స్, ప్రజా సంఘాల నాయకులు, ప్రైవేటు జూనియర్ కళాశాలల జిల్లా అసోసియేషన్ జిల్లా నాయకులు సింగన బోయిన మల్లేశం, మధిర మల్లేశం, దరి పెల్లి ప్రవీణ్, బర్ల బిక్షం శ్రీధర్ గౌడ్, వెంకటేష్, పిట్టల ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిగ్రీ, జూనియర్ కళాశాల యాజమాన్యాలు దీక్షకు సంఘీభావం తెలియచేసి దీక్ష విరమణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుర్రు అనిల్, వనం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా రాజు, జిల్లా కమిటీ సభ్యులు ఈర్ల రాహుల్, మేకల జలంధర్ ఎస్ఎఫ్ఐ వివిధ మండలాల నాయకులు బుగ్గ ఉదయ్ కిరణ్, గోల్కొండ సతీష్, భవాని శంకర్, పెరుపాంగ ఆకాష్, మణిదీప్శాంత్, గైని సందీప్ పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ సీట్లు సాధించిన కవలలు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ఆలేరు మండలంలోని గుండ్లగూడం గ్రామానికి చెందిన ఆలేటి రామచందర్ ,సుమిత్ర కూతుర్లు సాయి ప్రణతి, సాయి ప్రణీత నీట్‌లో ర్యాంకులు సాధించి ఎంబిబిఎస్ సీట్లు సాధించారు. ప్రణతి కామారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలలో, ప్రణీతకు మేడ్చల్ మెడిసిటీ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీట్లు లభించాయి.సీట్లు సాధించిన ప్రణీత ,ప్రణతి లు 10వ తరగతిలో 9.8 జీపీఏ సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. తల్లిదండ్రులు, గ్రామస్తులు విద్యార్థులని అభినందించారు.

బహుమతులు ప్రదానం

నవతెలంగాణ -ఆలేరుటౌన్

67 పాఠశాలల క్రీడాల్లో భాగంగా పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ క్రీడామైదానంలో ఈనెల తేది 21,22న నిర్వహించిన పోటీల్లో షారాజిపేట పాఠశాల విద్యార్థులు అండర్ 14, 17 విభాగాలలో కోకో, వాలీబాల్ , కబడ్డీ పోటీల్లో గెలుపొందారు. శుక్రవారం విద్యార్థులకు మెమోంటోలు అందజేసి అభినందించారు. పీఈటీ జోసఫ్ ను, గ్రామ సర్పంచ్, బండ. పద్మా పర్వతాలు, ఎస్ఎంసీ చైర్మన్ ,రామ్ నర్సయ్య, పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంజీవరెడ్డి , రామచంద్రయ్య , చంద్రశేఖర్ , శ్రీనివాస్, సంగీత, కాంతారావు, కృపాకర్, ప్రకాష్ పాల్గొన్నారు.

చెలరేగిన దొంగలు.. వ్యవసాయ పనిముట్లు మాయం

నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలో దొంగలు రెచ్చిపోతున్నారు. అసలే అంతంత మాత్రమే ఉన్న వ్యవసాయంలో అష్ట కష్టాలు పడుతున్న రైతులకు దొంగలు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో గురువారం రాత్రి నర్రా కృష్ణా రెడ్డి రైతు పొలం వద్ద మోటార్ వైరు, ట్రాక్టర్ బ్యాటరీ, దొంగతనానికి గురయ్యాయి. అలాగే పక్కన ఉన్నటువంటి కూర కొండలు అనే రైతు బావి వద్ద ట్రాక్టర్ బ్యాటరీ దొంగలించారు. రైతులు పొలం వద్ద బీర, సొర కొత్తిమీర పందిర్లకు స్ప్రే చేయడానికి ఇబ్బందిగా ఉందని, అధిక ధరతో మోటార్ కొనుగోలు చేస్తే దొంగతనానికి గురి కావడంతో నానా ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు. దొంగలను పట్టుకొని తమకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

మృతుల కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని నాగారంలో ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతిచెందిన బండ అంజయ్య జంగమ్మ ల కుటుంబ సభ్యులను స్థానిక శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి శుక్రవారం మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 1 లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం అదే గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన తుర్కపెల్లి సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నూతి రమేష్, పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, సురకంటి వెంకట్ రెడ్డి,గూడూరు శివశాంత్ రెడ్డి, పలుసం రమేష్, మొగుళ్ళ శ్రీనివాస్, బోళ్ల శ్రీనివాస్, ఎమ్మె లింగ స్వామీ, కంకల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-చౌటుప్పల్



అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్.డి.పాషా డిమాండ్‌చేశారు. సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు నిర్వహిస్తున్న సమ్మె శుక్రవారంతో 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు, హెల్పర్స్ స్థానిక ఆర్డీఓ కార్యాలయం ముందు నిరాహార దీక్ష చేపట్టారు. అనంతరం పాషా మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ సుమారు రెండు దశాబ్దాల నుండి పనిచేస్తున్నా ఇప్పటికీ కనీస వేతనాలకు నోచుకోవడం లేదన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, భీమా సౌకర్యం, ఈఎస్ఐ, పింఛన్, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలని డిమాండ్‌చేశారు. అంగన్‌వాడీలు సానుకూలంగా స్పందించి సమ్మె చేస్తున్న తరుణంలో పోలీసులతో లాఠీఛార్జీ చేయించడం శోచనీయమన్నారు. అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించి, సమ్మె విరమింపచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు, అరుణ, సుజాత, నజమాబేగం, జ్యోతి, మల్లమ్మ, పార్వతమ్మ, నిర్మల, జయలక్ష్మీ, వసంత, రూహీన్, చంద్రకళ, ఎమ్‌డి.ఫర్విద్ బేగం, హెల్పర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి పార్టీలో చేరిక

నవతెలంగాణ-బొమ్మలరామరం



మండల తిమ్మాపూర్ గ్రామం నుండి వివిధ పార్టీల నుండి సీనియర్ నాయకురాలు స్వయంప్రభ ఆధ్వర్యంలో యువకులు బీఆర్ఎస్ పార్టీ లో అభివృద్ధి పథకాలు చూసి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో దాసరి వెంకటేష్ ,గడ్డం శివకుమార్, కాశమైన ఓం ప్రకాష్ గడ్డం ,వెంకటేష్ , భాను, ప్రకాష్ ,గడ్డం సాయి ,కిరణ్ ,దుర్గపతి వెంకటేష్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోస్ట్ కార్డు ఉద్యమం ప్రారంభం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా శుక్రవారం, యాదగిరిగుట్ట పట్టణంలోని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సింహద్వారం నుండి పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ఆ పార్టీ ఆలేరు నియోజకవర్గం కోఆర్డినేటర్ రేగు బాల నరసయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు మచ్చ నరసింహ గౌడ్, కళ్లెం బాబురావు గౌడ్, యాదగిరిగుట్ట పట్టణ శాఖ అధ్యక్షుడు చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్ మోటకొండూరు మండల పార్టీ అధ్యక్షుడు అనంతుల నరసింహారెడ్డి, గడ్డం అంజయ్య రాజపేట మండల పార్టీ అధ్యక్షుడు శీలం శ్రీనివాస్ రెడ్డి, ఆలేరు పట్టణ శాఖ అధ్యక్షులు రాచర్ల నరసింహులు, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భోగ సంతోష్, తుర్కపల్లి మండల పార్టీ అధ్యక్షుడు గుండా భాస్కర్, చోల్లేరు బిక్షపతి, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

నరసింహ మృతి పార్టీకి తీరని లోటు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



రొమ్ముల నరసింహ అకాల మృతికి పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దొంతగోని పెద్దులు,జిల్లా కమిటీ సభ్యులు జి. శ్రీనివాసచారి అన్నారు. మండలంలోని కొత్తగూడెం గ్రామంలో సిపిఎం నాయకులు రొమ్ముల నరసింహ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. నరసింహ అనునిత్యం పేద ప్రజల సమస్యలపై పోరాటం చేసే వారన్నారు.గ్రామంలో వార్డ్ మెంబర్ గా ప్రజలకు సేవలు అందించారన్నారు. కొత్తగూడెంలో శత్రువుల దాడులకు అడ్డుగోడగా నిలబడి ఎన్నో దాడులు తిప్పికొట్టిన చరిత్ర నరసింహకు ఉందన్నారు. ప్రజల కోసం జైలు జీవితం గడిపినట్లు తెలిపారు.నరసింహ ఆశయాలను కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చింతకాయల నర్సింహ,డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు అమరేందర్,నాయకులు దోనూర్ బుచ్చి రెడ్డి,గోపాల్ రెడ్డి,మర్రి మల్లారెడ్డి,చెరుకుపల్లి నరసింహ,రాచకొండ కృష్ణ,కుటుంసభ్యులు పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

నవతెలంగాణ-చౌటుప్పల్



దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని డాక్టర్ శ్వేత ప్రియాంకసుధీర్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని రామ్‌నగర్‌లోని అభ్యుదయ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయకుని వద్ద డాక్టర్ శ్వేత ప్రియాంక-సుధీర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చెవగోని వెంకటేశ్‌గౌడ్, చెరుకు అశోక్‌గౌడ్, చెవగోని మహేశ్, చెరుకు శ్రీనివాస్, తొర్పునూరి లింగస్వామి, ఉష్కాగుల వెంకటేశం, సందగల్ల నాగరాజు, చెరుకు లింగస్వామి, చెవగోని గణేశ్, శ్రావణ్‌చారి, మహిళలు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్లు కట్టుకోవడానికి పర్మిషన్ ఇవ్వాలి

నవతెలంగాణ- భూదాన్ పోచంపల్లి

మున్సిపల్ పట్టణ కేంద్రంలోని బసవ లింగేశ్వర స్వామి కాలనీలో పేదలకు సంబంధించిన ఇండ్లకు పర్మిషన్ ఇవ్వాలని శుక్రవారం రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ జిల్లా కోఆర్డినేటర్ గునిగంటి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ వీరాబాయికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మెరుగు యతినందం, పోతగళ్ల దానయ్య, గోలి యాదగిరి, మెరుగు శశికళ, వలందాస్ లక్ష్మీనారాయణ, జినుకల స్వరూప, గొరిగే పుష్ప, చెక్క హంసమ్మ, పొన్న మౌని సహదేవ్, వడ్డ బోయిన జంగయ్య కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మోడల్ మార్కెట్ యార్డ్ నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని గూడూరు గ్రామ పరిధిలో 17 ఎకరముల స్థలంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో రైతుల గురించి నూతనంగా ఏర్పాటు చేస్తున్న మోడల్ మార్కెట్ యాడ్ నిర్మాణ పనులను శుక్రవారం జిల్లా రైతు సమన్వయ అధ్యక్షులు కొలుపుల అమరేందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ డాక్టర్ అమరేందర్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి పరిశీలించారు. మార్కెట్ యార్డ్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-భువనగిరి

జిట్టా బాలకృష్ణారెడ్డి ముఖ్య అనుచరుడు ధర్గాయి గణేష్ శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరాడు. జిల్లా గ్రంథాలయ చైర్మెన్ జడల అమరేందర్ గౌడ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు ఎవి కిరణ్ కుమార్, కౌన్సిలర్ జిట్టా వేణుగోపాల్, టిఆర్ఎస్ నాయకులు ఇట్టబోయిన గోపాల్ కడారి వినోద్ పాల్గొన్నారు.

శ్మశాన వాటిక కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-బొమ్మలరామరం



రజకుల శ్మశాన వాటిక కబ్జా చేసి దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రజక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో రజకుల స్మశాన వాటికను ముదిరాజ్ సంఘం నాయకులు కబ్జా చేసి దాడి చేశారని రజక సంఘం నాయకులు అన్నారు. గత 20 సంవత్సరాల నుండి వున్న శ్మశాన వాటికను ముదిరాజ్ సంఘం నాయకులు తమదే అంటూ చుట్టూ కడీలు వేసి పెంచింగ్ వేశారని దీనిపై న్యాయం చేయాలని ఎమ్మార్వోకు, ఎమ్మెల్యేకి వినతి పత్రం అందజేశామని తెలిపారు. అందులో భాగంగా ఈ రోజు సర్వేయర్ సర్వే చేసే సమయంలో అక్కడకు ముదిరాజ్ సంఘం నాయకులు మద్యం సేవించి వచ్చి వారిపై దాడికి పాల్పడ్డారని వారు అన్నారు. దాడి చేసిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని బొమ్మలరామారం పోలీస్ స్టేషన్లో రజక సంఘం నాయకులు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

బతుకమ్మఆడి మధ్యాహ్న భోజన కార్మికుల నిరసన



నవతెలంగాణ- భువనగిరిరూరల్

పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్‌చేస్తూ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు కలెక్టరేట్ ఎదుటు చేపట్టిన సమ్మెలో భాగంగా శుక్రవారం బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, మధ్యాహ్న భోజన వంట కార్మికుల జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, ఉపాధ్యక్షులు జిన్న కృష్ణ, నిర్మల, సంధ్య, లక్ష్మీ, మమత, స్వప్న, శ్యామ్, అనసూర్య, వాణి, కృష్ణవేణి, లలిత పాల్గొన్నారు.

'యాదగిరిగుట్ట ఆలయ నిధులు మళ్లించడం సిగ్గు చేటు'

నవతెలంగాణ -భువనగిరి రూరల్

యాదగిరిగుట్ట నరసింహ ఆలయానికి సంబంధించిన రూ.5 కోట్ల రూపాయల నిధులను కామారెడ్డికి మళ్లించడం సరైందికాదని, భక్తులు వేసిన డబ్బులపై సీఎం కేసీఆర్ కన్నేయడం విడ్డూరంగా ఉందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కామారెడ్డి అసెంబ్లీ స్థానం నుంచి కేసీఆర్ పోటీ చేస్తున్నట్లు ప్రకటించి, ఆలయాలపై రాజకీయాలు చేయడం దుర్మార్గమని యాదగిరిగుట్ట సన్నిధిలో భక్తులు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతుంటే సీఎంకు కనిపించడం లేదా అనిపేర్కొన్నారు. దేవాదాయ శాఖ జీవోను వెంటనే రద్దు చేయాలని, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామన్నారు.

24న పట్టణ స్థాయి రాజకీయ శిక్షణాతరగతులు

నవతెలంగాణ - భువనగిరి

ఈనెల 24న సీపీఐ(ఎం) పట్టణ స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను శ్రీ చైతన్య కళాశాలలో నిర్వహించనున్నట్లు ఆ పార్టీ పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. కేంద్రంలో నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలపై అనేక భారాలు మోపుతూ పరిస్థితులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.బీజేపీ, బీఆర్ఎస్ రాజకీయ పరిస్థితులపై అవగాహన తెలిపేందుకు శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

5న చలో ఢిల్లీ జయప్రదం చేయాలి

● ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ - భువనగిరి

దేశంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 5న ఢిల్లీలో జరగబోయే ధర్నాను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ కోరారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవనంలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షురాలు అవ్వరు రామేశ్వరి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద మహిళా సంఘంగా ఉన్న ఐద్వా మహిళల సమాన హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక మహిళల స్వేచ్ఛ స్వాతంత్రాలపై దాడులు జరుగుతున్నాయన్నారు. బీజేపీ రాజ్యాంగ హక్కులను కాలరాస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ పోకడలను తిప్పికొట్టాలని రానున్న ఎన్నికల్లో బీజేపీని గద్దదించాలని లక్ష్యంగా ఐద్వా పనిచేస్తుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి జిల్లా కమిటీ సభ్యులు దండు స్వరూప, దొడ్డి అండాలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన వడాయిగూడెం గ్రామ గౌడ, ఎస్సీ నాయకులు

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని వడాయిగూడెం గ్రామానికి చెందిన గౌడ కులస్తులు, ఎస్సీ కులస్తులు శుక్రవారం హైదరాబాదులోని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నివాస కార్యాలయం వద్ద కలిశారు. ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి గౌడ భవనానికి 5 లక్షల రూపాయలు,ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు 5 లక్షల రూపాయలు తన సిడిపి నిధుల నుండి మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఓంప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా అన్ని కులాల వారి అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి కి ప్రత్యేకమైన ,కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండు మనీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు గుండు ముత్తయ్య గౌడ్, కోట పెద్ద స్వామి, చుక్కల శంకర్ యాదవ్,బబ్బురి పోశెట్టి గౌడ్,ఉపసర్పంచ్ నీల పోశెట్టి గౌడ్,కళ్లెం కృష్ణ గౌడ్,గ్రామశాఖ అధ్యక్షులు శెట్టి శ్రీకాంత్ యాదవ్,ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య యాదవ్,బబ్బురి సాగర్ గౌడ్,ముద్దసాని ఉపేందర్ గౌడ్,బబ్బూరి నందు గుండు అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.



హత్య కేసును త్వరగా చేధించాలంటూ విజ్ఞప్తి

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని నిదాన్ పల్లి ఇంద్రపాలనగరం గ్రామాల మధ్య సూర్యాపేట జిల్లా, కాసరాబాదు గ్రామ పరిధిలోని జమునా నగర్ గ్రామానికీ చెందిన వానరాశి లింగయ్య గత 4న హత్యకు గురైన కేసులు త్వరగా చేదించాలని, నిందితులను గుర్తించాలని మృతుడు వారణాసి లింగయ్య భార్య వారణాసి సైదమ్మ, కుమారుడు మహేష్, కూతుర్లు శుక్రవారం ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ ఏసిపి, స్థానిక సీఐ పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హత్యకు గురై 50 రోజులు గడుస్తున్న కేసులో ఎలాంటి ఇంప్రూవ్మెంట్ కనిపించకపోవడం బాధాకరమన్నారు. నిందితులను గుర్తించి శిక్షించాలని కోరారు. ఈ సందర్భంగా ధర్మసమాజ్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రచార కమిటీ సభ్యులు నల్ల నరేందర్, నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మామిడి సైదులు మహారాజ్, నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లయ్య, రామన్నపేట మండల ప్రచార కమిటీ సభ్యులు నరేందర్ శివ, కరణ్ లు పాల్గొని బాధితులకు అండగా ఉంటుందని తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామ ఉప సర్పంచ్ గర్దాస్ సురేష్ ఇటీవల బీజేపీ జిల్లా కార్యదర్శి పదవికి రాజీనామా చేసి శుక్రవారం ఢిల్లీలో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్ల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

టీఎస్ ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులుగా జిల్లా శంకర్

నవ తెలంగాణ - అడ్డగుడూర్

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులుగా జిల్లా శంకర్ నియామకమైన సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ శంకర్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, బిఆర్ఎస్వి తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలెంల అరవింద్, బిఆర్ఎస్ నాయకులు చిప్పలపల్లి నరేందర్, కూరెళ్ల పరమేష్, సూరారం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఆందోల్ మైసమ్మ హుండీ ఆదాయం రూ.13 లక్షలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని దండు మల్కాపురం గ్రామంలోని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయం హుండీ ఆదాయం లెక్కింపు భువనగిరి డివిజన్ పరిశీలకురాలు బి.సుమతి పర్యవేక్షణలో శుక్రవారం నిర్వహించారు. ఆందోల్ మైసమ్మ భక్తులు హుండీలో సమర్పించుకున్న114 రోజులకు గాను 13,55,289 రూపాయలు వచ్చినట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి మోహన్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో దండు మల్కాపురం సర్పంచ్ ఏలువర్తి యాదగిరి,ఉప సర్పంచ్ మల్కాజ్గిరి కృష్ణ,వార్డు సభ్యుడు డి. వెంకటేష్,ఏజీవీటీ మల్కాపురం బ్రాంచ్ క్యాషియర్ నరేష్, ఆలయ అర్చకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ లో పెట్టాలి

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఆదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ దుబ్బ రామకృష్ణ మాదిగ, ఎంఎస్పి జిల్లా కన్వీనర్ నల్ల చంద్ర స్వామి ,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్, ఎం ఎస్ ఎఫ్ నాయకులు సందేల శ్రీనివాస్, దుబ్బ దానయ్య, జిల్లా కో కన్వీనర్ నల్ల బాలు, నాయకులు సుంచు ప్రేమ్, సలిగంజి భిక్షపతి , మల్లేష్ గౌడ్, ప్రశాంత్ పాల్గొన్నారు.

హెచ్‌ఎంను సన్మానించిన నాయకులు

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా బాధ్యతలు చేపట్టిన టి.గోపాల్ రెడ్డిని శుక్రవారం బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, 12వ వార్డు కౌన్సిలర్ కూరెళ్ల కుమారస్వామి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ 10వ వార్డ్ అధ్యక్షుడు చేతరాశి వెంకన్న, యూత్ ఉపాధ్యక్షుడు మొరిగాల శ్రీను , కూరెళ్ల రమేష్ , కొండపల్లి స్వామి , కూరెళ్ల సూర్య, ఎం. నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సుకు తరలిన నేతన్నలు

నవతెలంగాణ- ఆలేరుటౌన్

హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన అఖిల భారత చేనేత కార్మికుల జాతీయ సదస్సుకు ఆలేరు పట్టణం , మండలంలోని వివిధ గ్రామాల నుండి చేనేత కార్మికులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి చేన్న. రాజేష్ మాట్లాడుతూ భారతదేశంలో వ్యవసాయం తరువాత అతిపెద్ద గ్రామీణ ఉపాధి రంగం చేనేత పరిశ్రమన్నారు. కేంద్ర ప్రభుత్వం నేటి 2022 , 2023 బడ్జెట్లో చేనేత రంగానికి కేవలం 200 కోట్ల బడ్జెట్ కేటాయించి వివక్ష చూపుతున్నారన్నారు. సదస్సుకు తరలి వెళ్ళిన వారిలో రాజు, వెంకటేష్, ఆనందు,మల్లేశం, మధు, మహిళా కార్మికులు ఉన్నారు.

యాదగిరిగుట్ట టెంపుల్ ఫండ్స్ కామారెడ్డి నియోజకవర్గ ఆలయాలకు తరలింపు

● ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట దేవస్థానం తరపున రూ.5 కోట్లు కామారెడ్డి నియోజకవర్గ ఆలయాలకు ఇవ్వాలని ఆలయ ఈవోలకు శుక్రవారం, ఎండోమెంట్ కమిషనర్ అనిల్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. సీఎం కేసీఆర్ పోటీ చేసే కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధి కోసం యాదగిరిగుట్ట, వేములవాడ దేవస్థానాలు కలిపి మొత్తం రూ.10 కోట్ల నిధులు ఇవ్వాలని దేవాదాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

వీరభద్రమ్మ కు నివాళులు

నవతెలంగాణ-ఆలేరు టౌన్

సూర్యాపేట జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, తల్లి వీరభద్రమ్మ ఇటీవల మరణించగా, ఆలేరు మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద భిక్షమయ్య గౌడ్ శుక్రవారం వారి నివాసం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు.

మొరిగాడి నరసయ్య జ్ఞాపకార్థం అన్నదానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

శ్రీ కనకదుర్గ దేవాలయంలో, ఆలయ వ్యవస్థాపక. అధ్యక్షులు కీర్తిశేషుల మొరిగాడి నర్సయ్య మూడవ వర్ధంతి సందర్భంగా, కుమారులు కుటుంబ సభ్యులు ఆలయం వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుమారులు మొరిగాడి . విద్యాసాగర్, గీతాదేవి, వెంకటేష్ మాధవి, ఆలయ కమిటీ అధ్యక్షులు కొలుపుల హరినాథ్, కోశాధికారి. బేతి. రాములు పాల్గొన్నారు.

లబ్దిదారుల ఎంపికలో అధికార పార్టీ నాయకుల జోక్యం తగదు

నవతెలంగాణ-మద్దిరాల

దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మీ వంటి ప్రభుత్వ పథకాల్లో అధికార పార్టీ నాయకుల రాజకీయ జోక్యం తగదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాల్లో అధికార పార్టీ కార్యకర్తలకే ఇవ్వడాన్ని నిరసిస్తూ ఆపార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యయుతంగా ప్రభుత్వ పథ కాలను ప్రజలందరికీ ఇవ్వాల్సిన ఎమ్మెల్యేలు తమ పార్టీ వారికే ఇస్తామని ప్రకటించడం దుర్మార్గన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకంగా ఉండా ల్సిన వారే ఈ విధంగా వ్యవహరిస్తే ప్రజా సమస్యలు, ప్రజల బాగోగులు ఎవరు చూస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాల లబ్దిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.అఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కల్లెపల్లి భాస్కర్, గోరెంట్ల మాజీ ఎంపీటీసీ పాల్వాయి కవిత, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు బొబ్బిలి మీనయ్య,నాయకులు వీరయ్య, ఉబ్బనిభాస్కర్, కిష్టయ్య ప్రసాద్, పాల్వాయి సోమలక్ష్మీ, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

4

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ రీజియన్

శనివారం | సెప్టెంబర్ 23,2023 | www.navatelangana.com

ఆర్పీలకు కనీస వేతనం అమలుచేయాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

మున్సిపాలిటీలో పనిచేస్తున్న (మెప్మా) ఆర్పీలకు రాష్ట్ర ప్రభుత్వం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కోశాధికారి కోటగిరి వెంకట్ నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఆర్పీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి కి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఆర్పీలు గత 16 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు తెలియజేస్తూ రాష్ట్రాన్ని ఒక ఉన్నతస్థాయి కి తీసుకొచ్చి నటువంటి మెప్మా కార్మికులకు కనీస వేతనాలు సెలవులు లేవనివారన్నారు. నెలలో రోజువారిగా స్వచ్ఛ సర్వేక్షణ స్వచ్ఛభారత్ సమగ్ర సర్వే తో పాటు 30 రకాల పనులు చేయిస్తున్నారని వెట్టి చాకిరీ చేస్తున్న ఆర్పి లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ కార్యదర్శి ఎం.ముత్యాలు, ఆర్పీలు కుక్కడపు గిరిజ, ప్రమీల, నాగమణి, మమత,దేవి,రమ్యమహేశ్వరి, సత్య, కుమారి, శ్రీలత ,శిరీష, దుర్గ, కెజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహిళా హక్కుల పరిరక్షణకోసం కదలిరావాలి

- అక్టోబర్ 5న చలో ఢిల్లీ
- ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



మహిళా హక్కుల పరిరక్షణకై కదలి రావాలి.. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) అక్టోబర్ 5 న ఢిల్లీలో నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని మహిళా లోకానికి ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక నల్లగొండ పట్టణంలోని దొడ్డి కొమురయ్య భవన్‌లో ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో మహిళలపై ఆకృత్యాలు ఎక్కువ అయ్యాయని, మహిళా హక్కులు కాలరాయపడుతున్నాయని మండిపడ్డారు. మహిళలపై రోజురోజుకు హింస, లైంగిక దాడులు, అత్యాచారాలు తీవ్రతరమైపోతున్నాయని, భారతదేశానికి స్వాతంత్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా మహిళల రక్షణకై మార్పు రాలేదని ఆవేదన చెందారు. పార్లమెంటు వేదికగా మహిళా రక్షణ కోసం అనేక చట్టాలు రూపొందిస్తున్నా ఆచరణలో ప్రభుత్వాలు సరిగ్గా అమలు చేయడం లేదని విమర్శించారు. దేశంలో మహిళలపై ఒక పెద్ద సంఘటన జరిగినప్పుడల్లా ప్రభుత్వాలు మేలుకొని ఒక చట్టాన్ని రూపొందించి వదిలేస్తున్నాయి తప్ప పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. బేటి బచావో బేటి పడావో అని చెప్తున్న బీజేపీ ప్రభుత్వం నేరగాళ్లకే కొమ్ముకాస్తుదని విమర్శించారు. అత్యాచారాలకు లైంగిక వేధింపులకు పాల్పడేవారిలో బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ లాంటి వారే అగ్రస్థానంలో ఉన్నారన్నారు. మహిళలపై జరుగుతున్న వివిధ రకాల దాడులను నివారించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. మహిళా హక్కుల కోసం పోరాడుతున్న అతిపెద్ద మహిళా సంఘంగా ఐద్వా క్రియాశీలక పాత్ర పోషిస్తూ మహిళల పట్ల జరుగుతున్న వివిధ సంఘటన పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ మహిళలను రక్షించుకోవడం కోసం, మరిన్ని హక్కులను సాధించుకోవడం బలమైన ఉద్యమాలను నిర్మించింది అన్నారు. అందులో బాగంగానే అక్టోబర్ 5 న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున మహిళలను సమీకరించి నిర్వహిస్తున్నామని ఇందుకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి మాట్లాడుతూ మహిళా స్వేచ్ఛా, స్వతంత్రలను కాపాడడం కంటే వారి హక్కులను ఏలా కాలరాయాలో బీజేపీ ప్రభుత్వం శతవిధాల ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. మహిళలపై గౌరవం ఉంటే మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న ఆకృత్యాలను బీజేపీ ఎందుకు అరికట్టడం లేదో ఈ సమాజానికి స్పష్టం చేయాలన్నారు. మహిళపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా ఐద్వా తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా మహిళలు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, ఐద్వా సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

రేపు మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ ఎన్నికలు..!

- పోటీకి సై అంటున్న మిల్లర్లు
- ఓటింగ్, కౌంటింగ్, ఫలితాలు అదే రోజు
- రసవత్తరంగ మారిన ఎన్నికలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆసియా ఖండంలోనే రైస్ ఇండస్ట్రీస్ కు మిర్యాలగూడ పేరుగాంచింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా జరుగుతాయి. ఈ నెల 24న ఆదివారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రస్తుతం పాలకవర్గం కమిటీ నిర్ణయించింది. ఎన్నికల అధికారిగా ప్రభుత్వ కెఎస్ఎమ్ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ పందిరి రవీందర్ వ్యవహరించనున్నట్లు మిల్లర్స్ పాలకవర్గం ప్రకటించింది. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరగనున్న మిర్యాలగూడ మిల్లర్స్ ఎన్నికలకు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మిల్లర్స్, వ్యాపార, వాణిజ్య వర్గాల చూపు "మిల్లర్స్ కార్యవర్గం" పైనే ఉంటుంది. జరుగునున్న ఎన్నికలు ఏకప్రాయానికి రాష్ట్ర మిల్లర్స్ సంఘ నాయకులు చేస్తున్న ప్రయత్నాలు ఫలించేటట్లు కనిపించడం లేదని తెలుస్తుంది. ప్రధాన కార్యవర్గానికి మిల్లర్లు పోటీకి "సై" అంటున్నారు. దీంతో మిల్లర్స్ కార్యవర్గానికి ఎన్నికలు అని వార్యమైంది. ఎన్నికలలో భాగంగా రైస్ మిల్లర్స్ అధ్యక్షులు, కార్యదర్శి (1) ఉపాధ్యక్షులు, కార్యదర్శి (2) కోశాధికారి పదవులకు ఎన్నికలు జరగనున్నాయి. కార్యవర్గ సభ్యులను అందరి ఏకాభిప్రాయంతో "డ్రా" పద్ధతిలో ఎన్నుకోనున్నారు. అధ్యక్ష పదవికి ప్రస్తుత అధ్యక్షులు గౌరు శ్రీనివాస్ . ప్రధాన కార్యదర్శి పదవికి ప్రస్తుత కార్యదర్శి(1) గా ఉన్న వెంకటరమణ చౌదరి (బాబి) పోటీ చేస్తుండంతో వారిపై పోటీ చేసేందుకు శుక్రవారం రాత్రి వరకు ఏ ఒక్కరూ ముందుకు రాలేదు. గౌరు శ్రీనివాస్, వెంకటరమణ చౌదరి, ఇక ఏకాగ్రీవం కానున్నరా.. లేక ఎన్నిక సమయం నాటికి ఎవరైనా పోటీకి వస్తారా..? తెలియవలసి ఉంది. ఉపాధ్యక్షుడు పదవికి ప్రస్తుత ఉపాధ్యక్షులు గుడిపాటి శ్రీనివాస్, మాజీ ఉపాధ్యక్షులు రేపాల మధుసూదన్, గంటా సంతోష్ రెడ్డి పోటీ చేయనున్నట్లు ప్రకటించి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. కార్యదర్శి (2) పదవికి ప్రస్తుత కార్యదర్శి రంగా లింగయ్య తో పాటు గుడిపాటి అప్పారావు, మా శెట్టి శ్రీనివాస్, పోటీ చేయనున్నట్లు తెలిసింది. కోశాధికారి పదవికి ప్రస్తుత కోశాధికారి పైడిమరి సురేష్ తోపాటు ఎస్. వి. టి. రైస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత వెంకటేశ్వర్లు, చిల్లంచర్ల శ్రీనివాస్ పోటీ చేయనున్నారని తెలుస్తుంది. ఏది ఏమైనప్పటికీ ఎన్నికలకు ఒక్క రోజు గడువు ఉండటంతో పోటీ చేసే అభ్యర్థులంతా విస్తృత ప్రచారం చేస్తున్నారు. గత మిల్లర్స్ ఎన్నికల్లో ఓటు హక్కును 83 మంది వినియోగించుకోగా, ప్రస్తుతం జరగనున్న ఎన్నికలకు "85" మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈనెల 24 ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు ఎన్నికల ప్రక్రియ ప్రారంభం అవుతుందని, నామినేషన్ల స్వీకరణ, వెంట వెంటనే ఉపసంహరణ, పోటీలో ఉంటున్న వివరాలతో అభ్యర్థుల ప్రకటన చేస్తారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 గంటల వరకు అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శుల, కోశాధికారి, ప్రధాన కార్యవర్గం ఎన్నికలు జరుగుతాయి. మధ్యాహ్నం 3 గంటల తర్వాత కౌంటింగ్ ఆ తర్వాత విజయం సాధించిన అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తారు. రాష్ట్రంలో జరుగునున్న అసెంబ్లీ ఎన్నికల ముందు రైస్ మిల్లర్స్ ఎన్నికలు జరుగుతుండడంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

సొంతూరికోసం రూ.2 కోట్లతో స్కూలు నిర్మాణం

- గుండా సత్తయ్య జ్ఞాపకార్థం స్కూలు నిర్మించిన గుండా మధుసూదన్
- ఆధునిక పాఠశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి జగదీశ్ రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట



గ్రామాన్ని విడిచి వెళ్లి ఎక్కడో స్థిరపడినప్పటికీ స్వంత గ్రామాన్ని, గ్రామ ప్రజలను మరిచిపోకుండా రెండు కోట్ల రూపాయలు వెచ్చించి హైటెక్ హంగులతో నూతన పాఠశాల భవనాన్ని నిర్మించి విద్యార్థులకు ఇచ్చిన గుండా మధుసూదన్ సేవలు అభినందనీయమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. సుమధుర ఫౌండేషన్ ఆర్థికచేయుతతో మండలంలోని ఇసుకల్ల గ్రామంలో గుండా సత్తయ్య జ్ఞాపకార్థం బిల్డర్ గుండా మధుసూదన్ నిర్మించిన నూతన పాఠశాల భవనాన్ని శుక్రవారం ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, పైళ్ల శేఖర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇదే స్ఫూర్తితో తాము పుట్టిన ఊరి కోసం చేతనైనంత శాశ్వతమైన సేవా కార్యక్రమాలు నిర్వహించి వెలుగులు నింపాలని ఆయన సూచించారు. స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలన్నారు. మధుసూదన్ మండల స్థాయిలో సేవలు విస్తరించాలన్నారు. భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటుకు దీటుగా కార్పొరేట్ స్థాయిలో పాఠశాల భవనాన్ని మధుసూదన్ నిర్మించారని నిర్మాణంతోనే తన సేవలను ఆపొద్దని, నిర్వహణపై కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులు ఈ పాఠశాలలో చేరడానికి రవాణా సౌకర్యాలను కూడా సమకూర్చే దిశగా దృష్టి పెట్టాలన్నారు. మండలంలో నాలుగైదు గ్రామాలను కలిపి ఇలాంటి పాఠశాలల నిర్మాణానికి సుమధుర ఫౌండేషన్ ఆలోచన చేయాలని, సేవలు మరింత విస్తృతం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ నారాయణరెడ్డి, ఎంఈఓ శ్రీధర్, తహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో జలంధర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ బందెల యాదయ్య, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, సుమధుర ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పేదలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం..విశాల ఉద్యమాన్ని నిర్మిస్తాం

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య

నవతెలంగాణ-గరిడేపల్లి



పేదలకు విద్య, వైద్యం, ఉపాధి రక్షణ విశాల ఉద్యమాన్ని నిర్మిస్తామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య అన్నారు.శుక్రవారం సూర్యాపేటజిల్లా, గరిడేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానంలో ఏ ఒక్క అమలు చేయకపోగా పరిష్కారం కోసం అశ్రద్ధ వహిస్తున్నారని విమర్శించారు.ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న కేంద్ర ప్రభుత్వం ఒక్క ఉద్యోగం ఇవ్వకపోగా నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గృహలక్ష్మి పథకానికి ధరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఇండ్లుమంజూరు చేసి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలివ్వాలని డిమాండ్ చేశారు. అంటువ్యాధులు, విషజ్వరాలు వారి నుండి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.యువకులకు ఉద్యోగ, ఉపాధిఅవకాశాలు కల్పించకుండా పక్కదారి పట్టిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం 450 రూపాయలు ఉన్న గ్యాస్ ధరను ప్రస్తుతం రూ.1150 పెంచిందని, ఎన్నికల దృష్ట్యా 200 తగ్గించామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం ,ఇది ఎన్నికల స్టంట్ మాత్రమేనని పేర్కొన్నారు.వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పింఛన్‌దారులు అనేక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.అన్ని రకాల పింఛన్లు విడుదల చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్‌రాములు, మల్లు నాగార్జునరెడ్డి, వట్టిపల్లి సైదులు, సీఐటీయూ జిల్లా నాయకులు షేక్ యాకూబ్, పులుసు సత్యం, నగేష్, సిరికొండ శ్రీను, జానయ్య, హుస్సేన్, పటాన్, మహబూబ్‌అలీ, లక్ష్మీ, వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు దోసపాటి భిక్షం, గుండు సైదులు, ధనుంజయగౌడ్, చిన్నవెంకటేశ్వర్లు, భాస్కర్,ఆరె.రామకృష్టారెడ్డి, వనం సోమయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలలో రాజకీయ జోక్యం తగదు



నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన దళితబంధు, బీసీబంధు, మైనార్టీబంధు, గృహలక్ష్మిడబుల్ బెడ్ రూమ్ పథకాలను బీఆర్ఎస్ కార్యకర్తలకే ఇవ్వడం సరైన పద్ధతి కాదని అధికారం పార్టీ నేతలు తప్పుడు ఆలోచనను మానుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి హెచ్చరించారు.శుక్రవారం పార్టీ పట్టణ ,మండల కమిటీల ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక సంక్షేమ పథకాలు మొత్తం బిఆర్ఎస్ కార్యకర్తలకు వర్తింపజేసే విధానాన్ని మార్చుకొని అర్హులైన పేద, బడుగు,బలహీన వర్గాలకు వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను గ్రామంలోని అన్ని పార్టీల పెద్దలందరూ కూర్చొని అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి పథకాలను వర్తింపజేసే వారని గుర్తు చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఒంటెద్దుపోకడలతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన ,హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, తుమ్మ కొమ్మయోన ,చిన్నం వీరమల్లు, ఎలక సోమయ్య, పట్టణ, మండల కమిటీ సభ్యులు చింతకుంట్ల వీరయ్య, షేక్ సైదా, శీలం సాంబయ్య , పిట్టలనాగేశ్వరరావు , జేవీఎల్, తురక వీరయ్య , చింతకుంట్ల సైదయ్య, నెట్టెంవెంకటేశ్వర్లు, కోటయ్య,షేక్ ఖాశీం, పాశం వెంకట్‌నారాయణ, మాధవరావు , నాగేశ్వరరావు, రేపాకుల వీరస్వామి, సాంబయ్య వెంకటి,కృష్ణ, అబ్రహం, కోల సైదులు, సీతారాములు బాలసైదులు తదితరులు పాల్గొన్నారు.

వారోత్సవాల సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాల 75వ వారోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 16న సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చింతలపాలెంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాగారపు పాండు కోరారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రైతాంగ పోరాటానికి సంబంధం లేనటువంటి బీజేపీ,ఆర్ఎస్ఎస్ వారు విమోచన పేరుతో రాజకీయ లబ్ధిపొందేందుకు తెలంగాణ రైతాంగ పోరాటాన్ని హిందూ, ముస్లిం పోరాటంగా ప్రచారం చేయటం వారి రాజకీయ దివాలా కోరు తనానికి నిదర్శనమని విమర్శించారు.సభకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ నాయకులు, జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి హాజరవుతున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి,దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు,మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, తంగిళ్ళ వెంకట చంద్ర, తుమ్మకొమ్మయోన ,జక్కుల వెంకటేశ్వర్లు, చిన్నం వీరమల్లు, చింతకుంట్ల వీరయ్య, తురక వీరయ్య చింతకాయల పర్వతాలు, చందాల భిక్షం, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, శీలం సాంబయ్య ,సిద్దుల వెంకటయ్య, సాంబయ్య, మీసాల వీరబాబు, నూకల లక్ష్మీనరసింహ, పాశం వెంకటనారాయణ, రేపాకుల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు .

అప్పులబాధతాళలేక కౌలు రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-పెద్దవూర



పంటలు సరిగా పండక అప్పులు తీర్చే మార్గం కనిపించక ఓ రైతు ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడి మృతి చెందారు. ఈ ఘటన నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం రామన్నగూడెంలో గురువారం రాత్రి జరిగింది. స్థానిక ఎస్ఐ అజ్మీర రమేష్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తూళ్ల లక్షమయ్య (45) తనకున్న రెండు ఎకరాల భూమితో పాటుగా మరో నాలుగు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని గత కొన్నేళ్లుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పంట పెట్టుబడికి తెలిసిన వారి వద్దనుంచి అప్పులు చేశారు. కానీ పంటలు పండక తెచ్చిన అప్పులు వడ్డీతోపాటు అసలు పెరిగి 6 లక్షలు అయ్యాయి. అంత అప్పు తీర్చలేని పరిస్థితి రావడంతో గురువారం సాయంత్రం దాదాపు 5 గంటల సమయంలో రామన్నగూడెంలోని తన వ్యవసాయ భూమిలో వేప చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మ హత్య చేసుకున్నారు. మృతునికి ఇద్దరు కుమారులు, భార్య రజిత ఉన్నారు. మృతుని భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తూన్నామని ఎస్ఐ తెలిపారు.

సమస్యలను పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతాం

- సీఐటీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం

నవతెలంగాణ- భువనగిరిరూరల్



మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,ఇతర సమస్యలు పరిష్కరించాలని లేని యెడల సమ్మె చేస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ అధ్వర్యంలో కలెక్టరేట్ నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఇప్పటికే మిషన్ భగీరథ అధికారులకు,కలెక్టర్ కి అనేక సార్లు విన్నవించమన్నారు. అయిన కనీస స్పందన లేదన్నారు. అందుకే సమ్మె బాట పట్ట బోతున్నమని తెలిపారు. నేటికి పాత పద్ధతిలో ప్రాజెక్ట్ లలో పనిచేసే జిఓ 45 ద్వారా ప్రస్తుతం వేతనాలు కేవలం 10 వేల లోపు మాత్రమే ఇస్తున్నారని కానీ జిఓ నెం 60 ప్రకారం స్కిల్డ్ వర్కర్స్ కి కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు చిరుమల శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ సి హెచ్ మల్లేశం,ఉపాధ్యక్షులు ఉగ్గి బాలరాజ్,నాయకులు యం ప్రసాద్ ,రమేష్ ,కృష్ణ , సంపత్ కుమార్,మహేష్ , యాదగిరి, కర్ణకార్, అశోక్,భాస్కర్ ,మహేందర్,ఎస్ జంగయ్య,సురేష్‌పాల్గొన్నారు.

దత్తప్పగూడెంలో ఎస్సీలందరికి దళిత బంధు ఇవ్వాలని రాస్తారోకో

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామంలోని ఎస్సీ కుటుంబాలన్నింటికీ దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎస్సీలు శుక్రవారం రాస్తారోకో చేశారు. గ్రామంలోని ఎస్సీలు నిరసన ర్యాలీ నిర్వహించి వలిగొండ-తొర్రూర్ మెయిన్ రోడ్డు పై అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 150కి పైగా దళిత కుటుంబాలు ఉన్నాయని, బీఆర్ఎస్ నాయకులు కేవలం తమకు అనుకూలంగా ఉన్నవారిని, కార్యకర్తలనే ఎంపిక చేస్తున్నారని తెలిపారు. దళిత కుటుంబాల్లో ఎందరో పేదలు ఉండగా అలాంటి వారిని ఎంపిక చేయకుండా అన్ని రకాలుగా ఉన్న 10, 12 మందిని మాత్రమే ఎంపిక చేశారని, మిగతా వారిని ఎంపిక చేయకుండా విస్మరించడం సరికాదన్నారుగ్రామసభ నిర్వహించి అధికారుల సమక్షంలో దళితబంధు కోసం లబ్ధిదారులను ఎంపిక చేయాలని, కొందరికే ఇవ్వడంతో దళితుల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. గ్రామంలోని ఎస్సీకుటుంబాలందరికీ దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముక్కెర్ల సోమయ్య, తొంట నరేందర్, మాతంగి నర్సింహ, చింత చంద్రయ్య, నర్సింహ, చింత యాదమ్మ, ముక్కెర్ల బుచ్చమ్మ, ఇటికాల ఎల్లమ్మ, పద్మ, ఎల్లంకి స్వామి, ముక్కెర్ల నరేష్, మత్స్యగిరి, యశ్వంత్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దవూరలో భారీ వర్షం

- అలుగు పోస్తున్న చెరువులు, నిండిన కుంటలు
- 20 ఎకరాలు నీట మునిగిన పంట పొలాలు
- చెరువులో చేపలు పడుతున్న గిరిజనులు

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు మండలంలో చెరువులు నిండి అలుగు పోస్తున్నాయి. నాయినావాని కుంట, తుంగతుర్తి, సంగారం, పోతునూరు, వెల్మగూడెం పెద్దవూర చెరువులు నిండి అలుగు పోస్తున్నాయి. పెద్దవూర మండల కేంద్రం లో పెద్దవాగు, చిన్నవాగు ఉద్రుతంగా ప్రహిస్తున్నాయి. నాయినవాణి కుంట తండ వద్ద వంతెన మీదుగా నీళ్ల వెళుతుందడం తో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మండలంలోని నాయినవానికుంట తండాలో అరేకరం నుంచి రెండు ఎకరాలు ఉన్న రైతులు 30 మంది ఉన్నారు. బారీ వర్షాలకు 20 ఎకరాలలో వరి పంట మునిగాయి. చెరువులు అలుగు పోస్తుండడంతో చుట్టూ ఉన్న పొట్టేవాని తండా, రామన్నగూడెం తండా, బెట్టేల తండా, జాయరాం తండా, నాయినవానికుంట తండా నుంచి గిరిజనులు వలలతో చేపల వేటను ప్రారంభించారు. మండలంలో చెరువులు, కుంటలు, పొలాలు, జలమయమయ్యాయి. వర్షాలతో భూగర్భజలాలు పెరిగి బోరుబావులో నీరు చేరి పొలాలకు నీరు అందించే విధంగా ఉన్నాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నాప్పటికీ కొంత మంది భూగర్భ జలాలు పెరిగాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్తలూరులో పత్తి చేలల్లో నీరు చేరి మొక్కలు ఎర్రగా మారాయి. వర్షం ఇలాగే కురిస్తే మొలకలు నీటి పాలవుతాయని రైతులు పేర్కొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎలక్షన్ టాక్
శనివారం | సెప్టెంబర్ 23,2023 | www.navatelangana.com

108లో ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ- భువనగిరిరూరల్

108 అత్యవసర సర్వీసులో సేవలందించడానికి హాస్పిటల్ బేస్డ్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, డిస్ట్రిక్ మేనేజర్ పోస్టులకు ఆసక్తి కలిగిన అభ్యర్దులు నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నసీరుద్దీన్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. హాస్పిటల్ బేస్డ్ ఈఎంటి అర్హతలు బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎమ్, ఏఎన్ఎం ఎంపిహెచ్ డబ్ల్యు చేసిన వారు ఉద్యోగానికి 26 ఏండ్ల వయస్సు పైబడిన వారు అర్హులని పేర్కొన్నారు. జిల్లా మేనేజర్ పోస్టు ఉద్యోగానికి బీటెక్, మెకానికల్ ఐదేండ్ల అనుభవం ఉండి 26 ఏండ్ల వయసు పైబడిన వారు ఉత్తీర్ణులైన వారు ఎంపిక చేయనున్నట్టు తెలిపారు. ఆసక్తిగల కల అభ్యర్థులు ఈనెల 25వ తేదీన ఇంటర్వ్యూకు భువనగిరి జిల్లా ఆసుపత్రి 108 కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. పూర్తి వివరాలకు 8008935522 నంబర్ ను సంప్రదించాలని పేర్కొన్నారు.

వాసాలమర్రి గ్రామ పునర్‌నిర్మాణంపై కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ-భువనగిరి రూరల్



వాసాలమర్రి గ్రామ పునర్‌నిర్మాణంలో భాగంగా గత వారం అధికారులకు అప్పగించిన పనులను జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం వాసాలమర్రి గ్రామంలో సమీక్షించారు. ఇండ్లు కూల్చివేయుటకు, స్థలాలు చదును చేసేందుకు ఈ వారంలో నోటిఫికేషన్ ఇవ్వడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, జిల్లా పంచాయతీ అధికారి సునంద, సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, పంచాయతీ రాజు ఈఈ వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బి ఈ శంకరయ్య, మిషన్ భగీరథ ఈఈ కరుణాకరన్, విద్యుత్ శాఖ డీఈ మల్లికార్జున్, డీఎల్‌పీఓ యాదగిరి, తహసిల్దార్ దేశ్యా నాయక్, ఎంపీడీవో సరిత, ఎంపీఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ గూటికి వేముల

నవతెలంగాణ - నార్కట్‌పల్లి/నకిరేకల్

తెలంగాణ స్వరాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 2014లో.టిఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలుపొంది 2018 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో స్వల్ప మెజార్టీ తేడాతో ఓటమి చవి చూసి. నాలుగున్నరేండ్లుగా అదే పార్టీలో కొనసాగారు. తాజాగా కార్యకర్తల అభిష్టానం మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఇందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో శుక్రవారం ఢిల్లీకి ప్రయాణమై వెళ్లారు. శనివారం మధ్యాహ్నం 12 గంటలకు కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ,మనీ క్ ఠాక్రే, పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి స్టార్ క్యాంపనర్ ఎంపీ కోమటిరెడ్డి వెంకటీ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ గూటికి మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం చేరుతున్నట్లు ఆయన సన్నిహితులు పేర్కొన్నారు.

ఢిల్లీకి చేరుకున్న వేముల వీరేశం

పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ కేంద్ర అధిష్టానం ఢిల్లీలో ఉండడంతో. కాంగ్రెస్ పార్టీలో చేరాలని ఆ పార్టీ నాయకులు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో.. శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు హైదరాబాద్ నుంచి విమానంలో ఢిల్లీకి బయల్దేదేరారు. ఢిల్లీలో కాంగ్రెస్ అధినాయకులు మాణిక్ ఠాక్రే, రేవంత్ రెడ్డి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లతో భేటీ అయినట్లు స్నేహితుల ద్వారా సమాచారం తెలిసింది. ఆయన అనుచర వర్గం సైతం శనివారం ఉదయం ఢిల్లీకి విమానాల్లో బయలుదేరుతున్నట్లు తెలిసింది. మొత్తం నియోజవర్గ వ్యాప్తంగా వెయ్యి మందికి పైగా బయలుదేరనున్నట్లు సమాచారం.

ఢిల్లీకి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే వీరేశం
ఆశావాహులు సహకరించేనా..?

ఢిల్లీకి

నకిరేకల్
మాజీ శాసనసభ్యులు వేముల వీరేశం కార్యకర్తల అభిప్రాయం మేరకు ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఉన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల 2023లో అసెంబ్లీ ఎన్నికల ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితా ప్రకటించారు. అందులో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పేరు లేదు. కార్యకర్తల అభిప్రాయం మేరకు ఆయన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇప్పటికే ఆ పార్టీని వీడుతున్నట్టు ప్రకటించారు.

ఆశావాహులు సహకరించేనా...?

కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన చిరుమర్తి లింగయ్య బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోవడంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి దిక్కు లేకుండా పోయింది. ఆ తరుణంలో నకిరేకల్ పట్టణానికి చెందిన టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచారు. స్థానికుడిగా ప్రజలందరితో మమేకమై ఉన్న దైద రవీందర్‌కు నియోజకవర్గంలో మంచి పట్టుంది. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య కూడా పార్టీ అధిష్టానం సూచించిన కార్యక్రమాలు నిర్వహించడంలో ముందున్నాడు. అదేవిధంగా రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్, సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య కుమారుడు వేదాసు శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ ఆశిస్తున్న వారిలో ఉన్నారు. వీరేశం కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ సాధించుకుంటే వీరంతా సహకరిస్తారా.. లేదా.. అన్నది వేచి చూడాల్సిందే.



మైనారిటీ సంక్షేమంలో తెలంగాణ నెంబర్‌వన్

- సబ్బండ వర్గాల సంక్షేమమేకేసీఆర్ లక్ష్యం
- విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



మైనారిటీ సంక్షేమంలో దేశంలోనే తెలంగాణనెంబర్ వన్ అని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం స్థానిక పీఎస్ఆర్ సెంటర్ వద్ద గల చిన మజీద్ సమీపంలో రూ.80 లక్షల వ్యయంతో నిర్మించనున్న మైనారిటీ కమ్యూనిటీ హాల్ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.గతంలో పరిపాలించిన పార్టీలు ముస్లిములను కేవలం ఓటుబ్యాంక్ గానే చూశాయి తప్పా, వారి సంక్షేమాన్ని పట్టించుకోలేదన్నారు.స్వాతంత్ర్యం వచ్చి ఆరు దశాబ్దాలు దాటినా మైనారిటీల బతుకులు మారలేదని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముస్లీం సోదరుల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు.గాంధీ కలలు కన్న గంగా, జమున, తేహజీబ్ సంస్కృతికి సూర్యాపేట నిలయంగా మారిందన్నారు. ఒకరి మత ఆచారాలను మరొకరు, ఒకరి సంస్కృతుల ను ఇంకొకరు గౌరవించు కుంటూ ఐక్యత, అభివృద్ధిలో దేశానికే సూర్యాపేట ఆదర్శంగా ఉందన్నారు. గత పాలకుల హయాంలో అస్తవ్యస్తమైన శాంతిభద్రతలను 9 ఏండ్ల కాలంలో అదుపులో ఉంచడంతో వ్యాపారసంస్థలు క్యూ కట్టాయని స్పష్టం చేశారు.ఐటీ రంగంలో హైదరాభాద్ తరువాతి స్థానం సూర్యాపేటకే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణమ్మ, మౌలానా అత్తర్ సాబ్,ముఫ్తి అబ్రార్‌సాబ్,గయాజ్ బాయ్, ఆఫీజ్ ఖలీల్ సాబ్, కౌన్సిలర్లు తాహేర్‌పాషా, జహీర్, గండూరి రాధిక, సయ్యద్ సలీం, షాహద్‌మౌలానా,అజీజ్, రియాజ్, గౌస్‌ఖాన్, తాహేర్, గౌస్, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతోనే అభివృద్ధి సాధ్యం

- మిషన్ భగీరథ అధికారులపై

ఎమ్మెల్యే ఆగ్రహం

నవతెలంగాణ-తుంగతుర్తి



గ్రామాల అభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు అన్నారు. శుక్రవారం తుంగతుర్తి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుండగాని కవితా రాములుగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్యసమావేశం నిర్వహించారు.పలుశాఖలపై అనేక అంశాలపై చర్చించారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం నెలనెలాపంచాయతీలకు నిధులను విడుదల చేస్తుందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలన్నారు..మిషన్ భగీరథ నీరు సక్రమంగా రావడం లేదని పలువురు ప్రజాప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకురావడంతో అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో స్పందన పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేస్తామన్నారు.మండలంలోని 10 గ్రామాలకు పల్లె దవాఖానాలు మంజూరయ్యాయని పది మంది డాక్టర్లు వస్తున్నారని తెలిపారు.ఈ సమావేశంలో రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ ఏ రజాక్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డీసీఎంఎస్ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మెన్ గుడిపాటి సైదులు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కేతిరెడ్డి గోపాల్‌రెడ్డి, వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్,ఎంపీడీఓ భీమ్‌సింగ్‌నాయక్, తహసీల్దార్ యాదగిరిరెడ్డి,పంచాయతీరాజ్ డీఈ ప్రభాకర్, డాక్టర్ నిర్మల్ కుమార్, వ్యవసాయశాఖ అధికారి బాలకృష్ణ, ఎంఈఓ లింగయ్య పాల్గొన్నారు.



ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, వెంటనే ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న ఉద్యోగ భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యవసర వస్తువులు, పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలను రోజురోజుకు పెంచుతూ సామాన్యుల నడ్డివిరుస్తున్నది. కార్పొరేట్లకు దేశ సంపదను ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కట్టబెడుతున్నది. మోడీ ప్రభుత్వం 9 ఏళ్ల పాలనలో విపరీతంగా అప్పును చేసి ప్రజలపై చరిత్రలో ఎన్నడూ లేనంత ఆర్థిక భారాలను మోపుతుందన్నారు. బీజేపీ ఎన్నికల్లో వాగ్దానం చేసి గెలిచిన తర్వాత ఆ హామీని విస్మరించి నిరుద్యోగులకు తీరని అన్యాయం చేస్తుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, గృహ లక్ష్మీ పథకం, దళిత బంధు, బీసీ బంధు, ఆసరా ఫించన్లు కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకే కాకుండా అర్హులైన పేదలందరికి రాజకీయలకతీతంగా గ్రామ సభలు నిర్వహించి లబ్ది దారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మిర్యాల భరత్, మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, మండల నాయకులు యసరాని శ్రీను, నాయకులు వేముల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

రూ.కోటీ10లక్షలతో అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



నేలపట్ల గ్రామంలో హెచ్ఎండిఏ నిధులరూ.కోటి పది లక్షలతోఅండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం గృహలక్ష్మీ పథకం కింద మంజూరైన ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రారంభించారు. గ్రామంలో తిరి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో మునుగోడు నియోజకవర్గం ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ప్రజలకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ చింతల దామోదర్ రెడ్డి,నేలపట్ల సర్పంచి చౌట వేణుగోపాల్ గౌడ్, ఉప సర్పంచ్ అంబాలు,మాజీ సర్పంచ్ కప్పల శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ కమిటీ మాజీచైర్మెన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి,రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కొత్త పర్వతాలు యాదవ్,గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బతి ఆంజనేయలు గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ పబ్బతి వెంకటేష్ గౌడ్,చిన్నం బాలరాజు,బూడిద లింగస్వామి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మూడోసారి బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-దేవరకొండ



అసెంబ్లీ ఎన్నికలలో మూడోసారి బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేరడుగొమ్ము మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 50 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ తమ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ గులాబీ జెండాతో తెలంగాణ ప్రజల జీవితాలలో వెలుగులు నింపుతుందన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బాలు నాయక్, లోకసాని తిరుపతయ్య పీఏసీఎస్ చైర్మెన్ ముక్కమల బాలయ్య, బైరెడ్డి కొండల్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ కేశవులు, కో-ఆప్షన్ సభ్యులు పాష, వడత్య బాలు, బషీర్, బావోజీ, తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

కందుకూరి రాజశేఖర్‌రెడ్డి తండ్రి అనంతరెడ్డి, గ్రామం : కల్మల్ చెర్వు, కి చెందిన పాస్‌పోర్ట్ నెం. L6717137 గలది. హైదరాబాద్ నుండి నిడమనూరుకు కారులో వస్తుండగా పోయినది. దొరికిన వారు ఈ క్రింది సెల్ నెంబర్‌కు తెలపగలరు. సెల్ : 9652413985.

దస్తావేజు పోయినవి

నేను అనగా బండి శ్రీనివాస్ తండ్రి సత్తయ్య, గ్రామం : ముకుందాపురం, మండలం : మద్దిరాల, జిల్లా సూర్యాపేట. నేను మిర్యాలగూడ నుండి బైక్‌పై ప్రయాణిస్తుండగా మార్గమధ్యలో పెన్‌పహాడ్ గ్రామం పరిధిలో దస్తావేజు పోయినది. దస్తావేజు నెం : 10448/2012. ఈ దస్తావేజు దొరికినవారు ఈ నెంబర్‌కు సమాచారం ఇవ్వగలరు. సెల్ : 8919088756, 9989315092

గుత్తాపై విమర్శలు సరికావు'

నవతెలంగాణ-మిర్యాలగూడ



శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం సరికాదని మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్ అన్నారు. శుక్రవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో పార్లమెంటులో పోరాటం చేశారని, పెప్పర్ స్ప్రే చేసినప్పుడు ఎదుర్కొని అస్వస్థతకు గురయ్యాడని గుర్తు చేశారు. సమాజంలో మానవత్వం కనుమరుగు అవుతున్నదని, కుటుంభంలో ఎవరైనా చనిపోతే బంధువులు భోజనం పెడితే ఆత్మీయత పెరుగుతుందని ఆ కోణంలో చెప్పారని తెలిపారు. తెలంగాణ కోసం ఆనాడు పార్లమెంట్లో పోరాడిన గుత్తా సుఖేందర్‌రెడ్డిపై విమర్శ చేస్తే ఊరుకోబోమన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు పట్టణంలో తిరగరని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు విమర్శలు మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ ఉదయభాస్కర్, నాయకులు మన్నెం లింగారెడ్డి, ఎండి.ఖాదర్, మగ్గం పాషా, అమృత సత్యం, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్వే నెంబర్ 168కి హద్దులు చూపించాలి

నవతెలంగాణ-గుండాల

గుండాల రెవెన్యూ శివారు సర్వే నెంబర్ 168లోని 28.23 గుంటల ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయించి పేదలకు పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండాల గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబాలు 2007 నుంచి కబ్జాలో ఉంటూ చెట్లు,మొట్లు తొలగించి సేద్యం చేసుకుంటుండగా కొందరు భూస్వాములు అక్రమ కబ్జాలు పెట్టి దొడ్డిదారిన పట్టా సర్టిఫికెట్లు పొందుతున్నారన్నారు. తహసీల్దార్,గిర్దావరు,సర్వేయరు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి భూమిని సందర్శించి హద్దులు నిర్ణయించి అర్హులైన వారికి భూమి పంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నెపర్తి నర్సమ్మ,శోభ, అనిత, సైదమ్మ, భాగ్యమ్మ, లక్ష్మి, ముత్యాలు, అనసూర్య, జ్యోతి,రేణుక, మరియమ్మ, రామలక్ష్మి, శంకరమ్మ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

టైటిల్ డీడ్‌లుపోయినది

ది. 05-09-2023 తారీకునా అనంతగిరి మండలం అనంతగిరి గ్రామం చెందిన ఈదుల మణెమ్మ భర్త కిష్టయ్య గారి టైటిల్‌డీడ్ నెంబర్ 567015 మరియు ఈదుల రాజశేఖర్ తండ్రి కిష్టయ్యకు చెందిన టైటిల్ డీడ్ నెంబర్ 951515 మరియు ఇతర విలువైన డాక్యుమెంట్‌లను కలిగిన ప్లాస్టిక్ కవర్‌తో ద్విచక్ర వాహనంపై అనంతగిరి నుండి కోదాడ వస్తుండగా మార్గమధ్యలో జారిపోయినవి దొరికిన వారు ఈదుల రాజశేఖర్ సెల్ : 9542155933 నెంబర్‌కు తెలపగలరు.

జిల్లాస్థాయి క్రీడలకు కృష్ణవేణి విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-చౌటుప్పల్

67వ పాఠశాల క్రీడల సందర్భంగా గురువారం మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామంలోని ముస్కు మధుసూదన్‌రెడ్డి స్టేడియంలో నిర్వహించిన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్



క్రీడల్లో పట్టణకేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎస్.మణితేజ, ఎన్.సాయిచరణ్, టి.సంతోష్, కె.రోహిత్, ఎం.జశ్వంత్ 17 సంవత్సరాల విభాగంలో ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను శుక్రవారం పాఠశాల డైరెక్టర్ గుత్తా గోపాల్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వి.రమేశ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.లింగస్వామి, కె.నరేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నకిరేకల్

కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కట్టంగూర్ మండలం రాంచంద్రాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుండి 100 మంది గ్రామశాఖ అధ్యక్షుడు నీలం గణేష్, అనంతుల సతీష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మహేశ్వరం నగేష్, మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లి సైదులు, వార్డు సభ్యులు నందికొండ సైదులు, వార్డు సభ్యులు, అనంతుల యాదయ్య, సున్నపు సైదులు, మేడ కిరణ్, మేడ ఇస్తారి, మేడ ఎల్లయ్య, బొడ్డుపల్లి మహేష్, బొడ్డుపల్లి కృష్ణయ్య, నందికొండ బుచ్చయ్య, సిల్వేరు గణేష్, సున్నపు నవీన్, కందుల పాపయ్య, చిట్టిమల్ల శంకర్, చౌగొని వెంకన్న తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తరాల బలరాం, ఎంపీటీసీ నల్లమాధ వీరమ్మ సైదులు, సర్పంచ్ ప్రియాంక గణేష్, మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.శుక్రవారం స్థానిక పాత వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో నియోజకవర్గ పరిధిలోని కల్యాణలక్ష్మీ, షాది ముబారక్ 455 మంది లబ్దిదారులకు చెక్కులను అందజేసి మాట్లాడారు.ఆడపిల్ల బరువు కాదని..సృష్టికి మూలమని, ముఖ్యమంత్రి మహిళలను అన్ని రంగాలలో రాణించేందుకు ఒక విజన్‌తో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, ఆర్డీఓ వీర బ్రహ్మచారి,ఎంపీపీలు,జెడ్పీటీసీ జీడీ భిక్షం, తహసీల్దార్లు శ్యామ్ సుందర్ రెడ్డి, మహేందర్‌రెడ్డి, కృష్ణయ్య, రంగారావు, ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో స్వచ్ఛతా హి సేవా పక్షోత్సవాలు, డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు.నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో దోమల మందును పిచికారీ చేయించామన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శర్మ, అంగన్వాడీలు నాగమణి, రఫియా, సరిత,ఆశాలు రాజేశ్వరి, రేణుక, సుహాసిని, సంతోష, కారోబార్ శంభయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది.ఎస్ఐ నర్సింగ్ వెంకన్నగౌడ్ తెలిపిన ప్రకారం..మండలపరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామ సరిహద్దులలో శుక్రవారం మునగాల మండలం నారాయణగూడెం గ్రామానికి చెందిన దూత సైదులు(32) గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి వెళ్లి తిరిగి వెళ్తూమార్గమధ్యలో సింగారెడ్డిపాలెం గ్రామశివారులోని మూలమలుపు వద్దకు వచ్చేసరికి ట్రాక్టర్‌ను డ్రైవర్ సైదులు బైక్‌ను ఢీకొట్టడంతో అతనికి గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు.మృతుని తల్లి యశోధ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

12వ రోజూ అంగన్వాడీల సమ్మె

నవతెలంగాణ-పెన్‌పహాడ్

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేపట్టిన సమ్మె శుక్రవారంతో 12వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ జిల్లా కార్యదర్శి బొలిశెట్టి భాస్కరమ్మ, అంగన్వాడీ టీచర్లు లలిత, వసంత, లక్ష్మి, జానీభేగం, జయమ్మ, విజయ, మంజుల,వెంకటమ్మ,దేవరాణి, లీలమ్మ బుజ్జమ్మ పాల్గొన్నారు.

27న సామూహిక గణేశ్‌నిమజ్జన శోభాయాత్ర

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో ఈనెల 27 న సామూహిక గణేష్ నిమజ్జన శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందని భానుపురి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు అనంతుల కృపాకర్ అన్నారు. గణేష్ నిమజ్జన స్థల పరిశీలనలో భాగంగా శుక్రవారం స్థానిక సద్దల చెరువును భానుపురి గణేష్ ఉత్సవ సమితి సభ్యుల అద్వర్యంలో పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈనెల 18వ తేదీన వినాయక చవితి సందర్భంగా పట్టణంలో వాడవాడలో నెలకొల్పిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులందరూ నవరాత్రులు (తొమ్మిది రాత్రులు) భక్తిశ్రద్ధలతో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకొని ఘనంగాపూజలు జరుపుకొని 10వ రోజు అయిన ఈనెల 27 న పట్టణంలో సామూహిక గణేష్ నిమజ్జన శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందని వివరించారు.నిమజ్జన శోభాయాత్రలో వాణిజ్య భవన్ మీదుగా పీఎస్ఆర్ సెంటర్ నుండి పూలసెంటర్ చేరుకొని అక్కడ పూజలు అందుకొని కోర్టు చౌరస్తా నుండి రైతు బజార్, సద్దల చెరువు కట్ట మీదికి చేరుకొవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భానుపురి గణేష్ ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు చకిలం రాజేశ్వరరావు, దంతాల రాంబాబు, బైరు వెంకన్నగౌడ్, ప్రధాన కార్యదర్శి రంగరాజు రుక్మారావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ చలమల్ల నర్సింహ, ఆయుబ్‌ఖాన్, గండూరి రమేష్,నాయకులు నాగవేల్లి బ్రహ్మయ్య, పర్వతం శ్రీధర్ కుమార్, బైరు విజయకృష్ణ, తండు దేవిక, మహేశ్వరం రవిచంద్ర, అయినాపురం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని శాంతినగర్ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు 30మంది కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తోదుసు లింగయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వెంకట భిక్షం, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సైదులు, మండల కార్యదర్శి వలి, గ్రామ శాఖ అధ్యక్షులు లింగయ్య, ఉపాధ్యక్షులు హుస్సేన్, ప్రధాన కార్యదర్శి యాదయ్య, గౌరవ అధ్యక్షులు కమల్, సలహాదారులు సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు నాగుల్‌మీరా, షేక్‌జాన్,హుస్సేన్,సంపత్, అక్బర్ పాషా పాల్గొన్నారు.

మట్టి విగ్రహాలనే పూజించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

పర్యావరణాన్ని కాపాడడానికి పవిత్రతను పెంచుకోవడానికి మట్టి విగ్రహాలనే పూజించాలని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 31 వార్డులో బృందావన్ టవర్స్, 14 వ వార్డు, తదితర గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో



నేరేడుచర్లలో..

మున్సిపల్ వైస్‌చైర్మెన్ వెంపటి పద్మా మధుసూదన్, 14వ వార్డ్ కౌన్సిలర్ చందర్‌రావు, గుండెల సూర్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు చింతల లింగయ్య, ఓరుగంటి విద్యాసాగర్,సుధాకర్, రాధా, మేళ్లచెరువు కిషోర్, సీతారామమూర్తి, వెంపటి రామయ్య,ఓరుగంటి వెంకన్న,సైదయ్య, హరి పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

హుజూర్‌నగర్ :పట్టణంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన గణేష్ ఉత్సవ పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించు కోవాలని, అనాది నుండి ప్రజలకవిఘ్నాలు లేకుండా ఉండాలని నిర్వహించుకునే పూజ ఉత్సవాలు గణేష్ ఉత్సవాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

నేరేడుచర్ల: పట్టణ కేంద్రంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5వ రోజు పలు చోట్ల ఏర్పాటు చేసిన విగ్రహాల వద్ద శుక్రవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సందర్శించారు. అనంతరం పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదం అందించారు. పలు విగ్రహాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. జాన్ పహాడ్ రోడ్ లోని ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, 14వ వార్డులను మహేంద్ర షోరూం సమీపంలో, రామాపురం రోడ్డు నందు పలు విగ్రహాల వద్ద ఏర్పాట్లు చేసిన అన్నదాన వితరణ కార్యక్రమాలకు హాజరయ్యారు. రామాపురంలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో , 14 వ వార్డు లలో ఏర్పాట్లు చేసిన అన్నదాన కార్యక్రమాలను కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, టీడీపీ నాయకులు పాల్వాయి రమేష్, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి సరికొప్పుల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఆయా కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు, మార్కెట్ చైర్మెన్ నాగండ్ల శ్రీధర్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, పట్టణ ఎన్నికల ఇన్‌చార్జి కొనతం సత్యనారాయణరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వల్లంశెట్ల రమేష్‌బాబు,ఆకారపు వెంకటేశ్వర్లు, చిత్తలూరు సైదులు, సుందరయ్య పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలకేంద్రంలోని విఘ్నాలను తొలగించే దేవుడు.. అందరి కంటే ముందుగా పూజలందుకునే ఆదిదేవుడు వినాయకుడు అని ఆయన ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తెలిపారు.మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన గణపయ్య విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ వెంకట్‌రెడ్డి స్వప్న, సాయి దంపతులు పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీను, మేస్త్రీ, నట్టే జానకిరాములు, లింగయ్య, వెంకన్న, సురేష్, వెంకటరెడ్డి, నగేష్, సాంబాచారి పాల్గొన్నారు.



కోదాడలో...



హుజూర్‌నగర్‌లో...



జాతీయస్థాయి ప్రమాణాలతో సూర్యాపేట ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌మార్కెట్ నిర్మాణం

- **రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి**

నవతెలంగాణ-సూర్యాపేట

సీఎం కేసీఆర్ ఆలోచనల మేరకు అంతర్జాతీయ ప్రమాణాలతో జిల్లాకేంద్రంలో రూ.30 కోట్ల వ్యయంతో ఆరెకరాల్లో 2.5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ వెజ్,నాన్ వెజ్ మార్కెట్ నిర్మించడం జరిగిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ట్యాంక్ బండ్, మహాప్రస్థానం ను ఎడ్యుకేషనల్ టూర్‌లో భాగంగా హైదరాబాద్ లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థులు శుక్రవారం జిల్లా కేంద్రానికి వచ్చారు. పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో వారిని కలుసుకున్న మంత్రితో ఇంత పెద్ద మార్కెట్ గతంలో ఎప్పుడు చూడలేదని ఇక్కడే చూస్తున్నామని, ఇది ఎలా నిర్మించారని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. దీంతో మంత్రి మార్కెట్ నిర్మాణం దాని ప్రత్యేకతలను విద్యార్థులకు వివరించారు.జర్మన్ టెక్నాలజీతో 10 ఎంఎం మందం యువి అల్ట్రా వైలెట్ ఫిల్టర్ డుమ్ స్కైలాట్‌గా ఏర్పాటు చేశామని, దీంతో సన్షైట్ పైప్స్ ప్రత్యేక లెజర్ బ్లోపైప్ ద్వారా ప్రతి దుకాణంలో రోజుకు 9 నుంచి 10 గంటల పాటు పగటి వెలుగులు ఉంటాయని తెలిపారు.ఇది దేశంలో మొట్టమొదటిసారిగా ఈ మార్కెట్‌లోనే ఏర్పాటు చేశామన్నారు. స్కైలేట్ వల్ల విద్యుత్ దీపాలతో పని లేకుండా సహజ కాంతి పడేలా డిజైన్ చేసి నిర్మించడంతో మొత్తం మార్కెట్ యార్డు భవనాల్లో విద్యుత్ దీపాల అవసరం ఉండదన్నారు. ఒక్క యూనిట్ కరెంటు కూడా వెలుతురు కోసం ఖర్చు చేయాల్సిన అవసరం లేదన్నారు.అలాగే ఆరు ఎయిర్ వెంటిలేటర్ బ్లోయర్స్‌తో నిమిషానికి 26 సార్లు లోపలి గాలిని ఫిల్టర్ చేసి బయటకు పంపేలా ఎయిర్ వెంటిలేషన్ సిస్టం ఏర్పాటు చేశామని దీంతో దుకాణాల్లో ఎప్పుడు 24 నుంచి 26 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండడంతో విద్యుత్ వాడకం తక్కువగా ఉంటుందని వివరించారు. ఆసియాలో అతిపెద్ద మార్కెట్ కోయంబత్తూర్ మార్కెట్ అని దాన్ని తలదాన్నెలా మార్కెట్ నిర్మాణం చేయడం జరిగిందని విద్యార్థులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఏ. వెంకట్‌రెడ్డి, మార్కెట్ సెక్రెటరీ ఎండి ఫసియోద్దీన్, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, లిటిల్ ఫ్లవర్ హైదరాబాద్ కళాశాల అధ్యాపకులు నాగార్జునకుమార్, రాజశేఖర్, వాని, వాసవి, వరుణ్, వేణులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ వద్దు.. ఐక్యతే ముద్దు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని గోవిందపురంలో అంబేద్కర్ కళావేదికలో మాలల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పీవీ.రావు మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు పోతుల జ్ఞానయ్య, పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి బాబురావు మాట్లాడారు.రిజర్వేషన్లు పెంచకుండా ఎస్సీ వర్గీకరణ వద్దని, ఐక్యతే ముద్దన్నారు.అనంతరం బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి,పీవీరావు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ ప్రసాద్,దాసరి పున్నయ్య, నర్సింహారావు, పి.రాజు,బండిభాస్కర్, టి.అరుణ్‌కుమార్,తులసిరావు,గణేష్ పాల్గొన్నారు.

తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యార్థులు బాల్యం నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని గ్రంథాలయ చైర్మెన్ షేక్ రహీం అన్నారు.శుక్రవారం పట్టణంలోని బాపూజీ శాఖ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న రామినేని సరిత నిన్న వెలువడిన ఫలితాలలో ఇరిగేషన్ శాఖలో గెజిటెడ్ హోదాలో ఉద్యోగానికి సెలెక్టయిన సందర్భంగా సరిత దంపతులను విద్యార్థులతో కలిసి రహీం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి రాధాకృష్ణ, సంగిశెట్టి గోపాల్, వెంకట్,సతీష్, శివాజీ, రమేష్, త్రివేణి, కస్తూరి,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గృహలక్ష్మీ పథకంలో జరుగుతున్న అవకతవకలపై వినతి

నవతెలంగాణ-తిరుమలగిరి

గృహలక్ష్మీ పథకంలో జరుగుతున్న అవకతవకలపై బీజేపీ నాయకులు కడియం రామచంద్రయ్య శుక్రవారం తహసీల్దార్ రమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మీ పథకంలో తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో లబ్దిదారుల ఎంపికలో అవకతవకలు చోటు చేసుకున్నాయని ఆరోపించారు.క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన అధికారులు రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గకుండా అర్హులను లబ్దిదారులుగా ఎంపిక చేయాలన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో పార్టీ మండల అధ్యక్షులు వేల్పుల బంగారురాజు, దీనదయాళ్, మల్లయ్య,వెంకన్న, సైదులు, యాకన్న, మల్లయ్య ఉన్నారు.

రాములు దశదినకర్మలో ఎమ్మెల్యే

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ వ్యక్తిగత సహాయకులు,బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్‌బాబు తండ్రి కలెట్లపల్లిరాములు ఇటీవల మరణించడంతో శుక్రవారం జరిగిన దశ దినకర్మలో ఎమ్మెల్యే హాజరై మృతుని చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మెన్,బీఆర్ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, పార్టీ తిరుమలగిరి, అడ్డగూడూరు నాగారం మండలాల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, కే. ఉప్పలయ్య,మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్, మున్సిపాలిటీ అధ్యక్ష ఉపాధ్యక్షులు తిరుమణి యాదగిరి, కందుకూరు లక్ష్మయ్య, తెడ్డు భాస్కర్, లింగాల సురేష్,కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్,రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎస్.విఠల్‌రెడ్డి,రెడ్డిసంక్షేమ సంఘం నాయకులు లింగారెడ్డి,అడ్డబొట్టు చారి సందీప్‌నేత,కే.బాబు,ఎనగందుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం తాటిపాముల మాజీ సర్పంచ్ జాటోత్ సోమన్న శుక్రవారం మరణించగా. విషయం తెలుసుకున్న మున్సిపల్ వైస్‌చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి ఆయన మృతదేహంపై పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో తాటిపాముల సర్పంచ్ శోభా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కారుపోతుల అంజయ్య, చెరుకుసోమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ ఇంటర్‌లో ప్రవేశాలకు గడువు పెంపు

నవతెలంగాణ-నాంపల్లి

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ ఇంటర్మీడియట్‌లో 2023-24 విద్యా సంవత్సరంలో చేరేందుకు ప్రవేశ గడువును ప్రభుత్వం ఈ నెల 30 వరకు పెంచినట్లు నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యయన కేంద్రం సమన్వయకర్త, ప్రిన్సిపాల్ గంధం మోహన్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యాసకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఒకే సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు నాంపల్లి అధ్యయన కేంద్రం సహాయ సమన్వయకర్త ఎస్.శ్రీనివాస్ 9160389007 చరవాణిని సంప్రదించాలని తెలిపారు.



పాండు రంగారెడ్డికి సన్మానం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలో గణపతి విగ్రహాల దాత వైష్ణవి కన్ స్ట్రక్షన్స్, బుసిరరెడ్డి పౌండషన్ చైర్మెన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాండురంగారెడ్డి మండలంలోని పెద్దగూడెం, చిన్నగూడెం, శిరసనగండ్ల గ్రామస్తుల గణేష్ యూత్ ఆహ్వానం మేరకు యవకులు, నాయకులు, గ్రామస్తులు కలిసి గణనాథులకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాండురంగారెడ్డిని శాలువాతో ఘనంగాసన్మానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్దగూడెం సర్పంచ్ కున్ రెడ్డి మల్లారెడ్డి,ఉప సర్పంచ్ చంద నాగిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు శరత్,అనిల్,ఉదయ్,మధు, నాగయ్య,వూర నవీన్,బాలగౌడ్, సత్యం, యాదయ్య,మధు, కళ్యాణ్ ,గిరి, శ్రావణ్, సైదులు,గాలి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డికి సన్మానం

నవతెలంగాణ-మునుగోడు

మండలంలోని కిష్టాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో గత కొంతకాలంగా ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించిన కే.అంజిరెడ్డి ఇటీవల బదిలీ కావడంతో శుక్రవారం ఆ గ్రామ ఎంపీటీసీ భీమనపల్లి సైదులు ఘనంగా శాల్వాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సైదులు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలతో పాటు పాఠశాలలో మెరుగైన ప్రతిభవంతులను తీర్చిదిద్దే అందుకు ప్రధానోపాధ్యాయుల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఎల్ ఎన్ రెడ్డి, నరసింహ, యాదగిరి రెడ్డి, పాండు, కృష్ణ, గ్రామ యువకులు, నూతన కంటి మల్లేష్, పంతంగి పరమేష్, చేపూరి కిషన్ మహేశ్వరం అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



గణపతి పూజా కార్యక్రమం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ కేంద్రంలోని ఇమ్మడి కాంప్లెక్స్‌లో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సాయి కృష్ణ షాపింగ్ మాల్ అధినేత శివకోటి యాదగిరి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, కనకదుర్గ దేవస్థానం చైర్మెన్ శీల సత్యనారాయణ, చిట్యాల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తెరేట్ పల్లి హనుమంతు, వాసవి క్లబ్ చైర్మెన్ ప్రొద్దుటూరు శ్రీనివాసులు, వాసవి క్లబ్ కోశాధికారి ఇమ్మడి వెంకటేశ్వర్లు, బీజేపీ పట్టణ నాయకులు ఇమ్మడి విజయ్ కుమార్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు వాస విద్యాసాగర్, ఇమ్మడి రమేష్, చెరుపల్లి శ్రీనివాస్, కైరం కొండ భాస్కర్, శీల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నమ్మక ద్రోహం చేస్తున్న బీజేపీని రాజకీయంగా బొందపెడుతాం

- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ,అనుబంధ సంఘాలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టకుండా మాదిగ జాతికి నమ్మకద్రోహం చేస్తున్న బిజెపిని రాజకీయంగా బొంద పెడతామని నల్గొండ ఇంచార్జి జిల్లా కందుకూరి సోమన్న మాదిగ,కో ఇంచార్జి బోడ సునీల్ మాదిగ లు హెచ్చరించారు. ఎస్సీ రిజర్వేషన్ ల వర్గీకరణ బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్,ఎమ్ఎస్ పి అనుబంధసంఘాలు శుక్రవారం కలెక్టరేట్‌ని ముట్టడించారు. పోలీసులు వారిని అడ్డుకుని నాయకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజేపి అంటే నమ్మక ద్రోహానికి, నయవంచనుకు మారుపేరుగా మారిందని అన్నారు.ముప్పై ఏళ్లుగా మద్దతు తెలిపి అధికారంలోకి వచ్చాక వర్గీకరణ చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు.ఎస్సీ వర్గీకరణ చేయకపోతే రాజకీయ నిర్ణయం తీసుకుని బిజేపిని భూస్థాపితం చేయడమే లక్ష్యంగా మాదిగ, ఉప కులాలు పని చేస్తారని హెచ్చరించారు. తెలంగాణలో 50 లక్షల జనాభా, 10 శాతం ఓటు బ్యాంక్ ఉన్న



మాదిగ, ఉప కులాల ప్రజలను బిజేపీ దూరం చేసుకోవద్దని అన్నారు. ఇక దశల వారీగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లాకు కన్వీనర్ ఇరిగి శ్రీశైలం మాదిగ, వివిధ నియోజక వర్గ ఇంచార్జ్ లు పర్యవేక్షకులు ఆడెపు నాగార్జున మాదిగ, బొజ్జ చిన్న మాదిగ, మంద శంకర్ మాదిగ, కొమిరే స్వామి మాదిగ, పోలేని యాదయ్య మాదిగ, మడుపు శ్రీనివాస్ మాదిగ, కూరపాటి కమలమ్మ మాదిగ, కత్తుల సన్నీ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కాలేనేమోనని విద్యార్థిని ఆత్మహత్య

మిన్నంటిన కుటుంబ సభ్యుల రోదనలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



డాక్టర్ కాలేనని ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. టూ టౌన్ ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డు లో గల ఎన్టీఆర్ కాలనీకి చెందిన పెరుమళ్ళ ప్రసన్న (17) ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ బైపిసి పూర్తి చేసింది. ఎం సెట్ లో కూడా క్వాలిఫై అయింది. ఎంబిబిఎస్ కౌన్సిలింగ్ లో తోటి స్నేహితులకు మెడిసిన్ సీటు వచ్చి తనకు రాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురయింది. తాను ఇక డాక్టర్ కానేమోనని భావించి గురువారం సాయంత్రం 4.30 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నం చేసింది. అప్పుడే ఇంటికి వచ్చిన తండ్రి పెరుమళ్ళ వేణు కుమార్ గమనించి ఇరుగుపొరుగు వారి సహాయంతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి చేరుకున్న కొద్దిసేపటికే ప్రసన్న మృతి చెందింది. ప్రసన్న మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీటి పర్వంతమయ్యారు. కాగా శుక్రవారం ప్రసన్న అంతక్రియాలు పూర్తయ్యాయి. తండ్రి వేణు కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు టూ టౌన్ ఎస్సై నాగరాజు తెలిపారు.

ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-భువనగిరి

జిల్లా వైద్య ,ఆరోగ్య వారి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని 23వ వార్డులో సంపూర్ణ సురక్ష హెచ్ఐవి, ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ప్రారంభించి అవగాహన కల్పించారు. వార్డు ప్రజల రక్త నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు బర్రె నరేందర్, గోపి బాబు, అనిల్, బాబి రాజు, దర్గాయి నరేష్, రమేష్, రాము, భూషపాక మల్లేష్, వైద్య బృందం పాండు ముత్యాలు సృజన శారద లక్ష్మీ పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులకు వీడ్కోలు

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలంలోని రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాయం బాల్ రెడ్డి ఇటీవల బదిలీపై గూడూరు జిల్లా పరిషత్ పాఠశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా వారిని స్థానిక సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ కుమార్ , ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ కుమార్ గౌడ్ గ్రామస్తులు, రాజపేట మండల బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు పల్లి సంతోష్ గౌడ్ శాలువాలతో వారిని సన్మానించడం జరిగింది... అనంతరం పల్లె సంతోష్ గౌడ్ గారు మాట్లాడుతూ అన్ని వృత్తుల కెల్లా ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదని, భావితరాలకు పునాదులను ఏర్పాటు చేయడంలోనూ, నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని అన్నారు... రఘునాథపురం జిల్లా పరిషత్ పాఠశాల ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే పేరుగాంచి, ఎంతోమంది విద్యార్థులను ట్రిపుల్ ఐటీ, బాసర లో చేరడానికి ప్రధానోపాధ్యాయులు గాయం బాల్ రెడ్డి చాలా కృషి ఉందని వారిని కొనియాడారు.. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ధర్నా

నవతెలంగాణ-దామరచర్ల

టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ ఆ పార్టీ శ్రేణులు దామరచర్లలో శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి దుర్గాప్రసాద్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రామ్‌రెడ్డి, జిల్లా మాన్య నాయక్, సత్యం, రాములుయాదవ్, కె.పూర్ణచంద్ర, తురిమల్లె శ్రీనివాసు వాసు, కోటేశ్వరావు, స్వాతి వెంకటేశ్వర్లు, కోటేశ్వరావు, దిరావత్ కిషన్ ఎస్కే జానీ, లక్ష్మయ్య మహేష్, నాగయ్య చంద్రశేఖర, శ్రీనివాసు మహేష్ పాల్గొన్నారు.

పలు వార్డుల్లో అన్నదానం

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టంలోని పలు వార్డులో శుక్రవారం అన్నదానం చేశారు. టీపీసీసీ కార్యదర్శి కుందూరు రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని 5 వ వార్డు, 3 వ వార్డ్, 4వ వార్డ్, 40 వ వార్డు,45 వార్డు, సంతోష్ నగర్‌ల లోని గణేష్ మండపాల వద్ద... కుందూరు రఘువీర్ రెడ్డి సహకారంతో అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పగిడి రామలింగయ్య ,పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఏ సలీం, నాయకులు పోదిల వెంకన్న యాదవ్, నర్సింగ్ వెంకటేశ్వర్లు, మండల నాయకులు తలకొప్పుల సైదులు, మెరుగు శ్రీనివాస్ ముదిరాజు, బీసీ సంఘం నాయకులు పోలగాని వెంకటేష్ గౌడ్, జానపాటి రవి, కుక్కలసురేష్, కందుల నర్సింహ్మా రెడ్డి, అజయ్,గుంటోజు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



గణేష్ నవరాత్రి పూజలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ బొజ్జ గణపయ్యకు కొండమల్లేపల్లి మండల రైతు బంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో స్వామివారికి పుష్పాభిషేకం కుంకుమార్చన ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజకు హాజరైనటువంటి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నీల లక్ష్మయ్య, ఆంజనేయ శాస్త్రి, బొడ్డుపల్లి శంకర్, శ్రీను, సాల్‌రెడ్డి, కేశవరెడ్డి, శ్రీను, పూజారి శివయ్య శర్మ భక్తులు మహిళలు పాల్గొన్నారు.

నిధుల మంజూరు చేయాలి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

నేలపట్ల గ్రామానికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి శుక్రవారం సీపీఐ(ఎం) పార్టీకి చెందిన నేలపట్ల ఎంపీటీసీ తడక పారిజాతమోహన్ అభివృద్ధి నిధుల మంజూరు చేయాలని వినతి పత్రం అందజేసి మాట్లాడారు. తమ గ్రామానికి ఎంపీటీసీ అభివృద్ధి నిధుల మంజూరు చేయాలని కోరారు. అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి రేపట్నుంచి అభివృద్ధి పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.